RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 259 శుక్రవారం 18 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

రాహుల్ గాంధీ

## క్షమాపణ చెప్పాల్సిందే



- కాంగ్రెస్ నేతల భాషపై బండి సంజయ్ ఫైర్
- బీజేపీ ఈడీ, సీబీఐ లను రాజకీయ కక్ష్యల కోసమే వాడుకుంది

హైదరాబాద్ ఈడీ కార్యాలయం వద్ద టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో కాంగ్రెస్ నేతలు ప్రధాని మోడీ సహా బీజేపీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈడీ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పేర్లను చార్జిషీట్ లలో చేర్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఈడీ, సీబీఐ లను రాజకీయ కక్ష్యల కోసమే వాడుకుంటుందని సంచలన ఆరోపణలు చేశారు. అయితే కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ నేతలపై ఫైర్ అయ్యారు. మిగతా 2 లో

## 'గ్రూప్-1 నియామకాలు ఆపండి'




- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు
- విచారణ పూర్తయ్యే వరకు గ్రూప్-1 నియామకపత్రాలు ఇవ్వొద్దని ఆదేశం
- ఎన్నికైన అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ కొనసాగించొచ్చని వెల్లడి

## తొలి రోజే రూ.1000 కోట్ల ఒప్పందం



- తెలంగాణలో పెట్టుబడులకు జపాన్ కంపెనీ ఓకే!
- ఫ్యూచర్ సిటీలో రూ.1000 కోట్లతో మారుబేని కంపెనీపెట్టుబడి
- సుమారు 30 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు వస్తాయన్న సీఎం
- జపాన్‌లో మారుబెనీ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ జపాన్ కంపెనీ మారుబెనీ ముందుకొచ్చింది. ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో సుమారు రూ.1000 కోట్ల పెట్టుబడితో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ మరియు మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ వ్యాపారాలు చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మారుబెనీ కంపెనీలో సుమారు 50 వేల మంది పని చేస్తున్నారు. - మిగతా 2 లో

## ఫాస్ట్‌ట్యాగ్ యుగానికి వీడ్కోలు..




- మే 1 నుంచి మారనున్న కొత్త విధానం
- జీపీయస్ ఆధారిత టోల్ వసూళ్ల విధానం జియన్‌యస్‌యస్ ప్రవేశపెట్టడం ద్వారా దేశంలో రోడ్డు ప్రయాణం మరింత సౌకర్య
- ఈ విదానం ద్వార టోల్ ప్లాజాల వద్ద రద్దీ సమస్యలు కూడా ఉండదు

## జగన్ అక్రమాస్తుల కేసులో ఈడీ కొరడా

- రూ.793కోట్ల దాల్మియా ఆస్తులు అటాచ్
- జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా సిమెంట్స్ ఆస్తులు అటాచ్
- రూ.793కోట్ల విలువైన భూమిని అటాచ్ చేసిన ఈడీ




మాజీ సీఎం వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో ఈడీ మరోసారి కొరడా ఝుళిపించింది. దాల్మియా సిమెంట్స్‌కు చెందిన రూ.793 కోట్ల విలువైన భూమిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం మార్చి 31న తాత్కాలిక జప్తు ఉత్తర్వులు - మిగతా 2 లో

## ట్రంప్ టారిఫ్ కారణంగా ప్రపంచ వాణిజ్యంలో క్షీణత




- ★ డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల ప్రభావం కారణంగా ప్రపంచ వాణిజ్యం ప్రభావితం
- ★ ప్రస్తుతానికి ట్రంప్ టారిఫ్ అమలును 90 రోజుల పాటు తాత్కాలిక విరామం

## ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ



- మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో సైతం అమలు
- గవర్నర్ ఆమోదం అనంతరం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ గెజిట్ జారీచేసిన న్యాయశాఖ
- గెజిట్ జారీకి సంబంధించి న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు

ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్సు 2025 కు సంబంధించి ప్రభుత్వం గెజిట్?ను జారీ చేసింది. ఏపీ షెడ్యూల్డు ఉపకులాల వర్గీకరణ ఆర్డినెన్సు 2025కు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదాన్ని తెలియచేయటంతో ప్రభుత్వం ఈ గెజిట్?ను జారీ చేసింది. గెజిట్ జారీకి సంబంధించిన - మిగతా 2 లో

## గుడ్ ఫ్రైడే వేళ..

## పాస్టర్లకు గుడ్ న్యూస్

- 8,427 మంది పాస్టర్లకు నెలకు ప్రతి నెల రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం
- 8 మందికిపైగా పాస్టర్లకు 2024, మే నుంచి నవంబర్ వరకు ఈ గౌరవ వేతనం



క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే జరుపుకోనున్నారు. అలాంటి వేళ.. పాస్టర్లకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు. వారికి ప్రతి నెల రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో 8,427 మందికిపైగా పాస్టర్లకు లబ్ది చేకూరనుంది.మరికొన్ని గంటల్లో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడేను భక్తి శ్రద్దలతో జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో పాస్టర్లకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు గురువారం నిర్ణయించారు.దీంతో 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం విడుదల చేసేందుకు సీఎం చంద్రబాబు గరీన్ సిగ్నల్ ఇచ్చారు. 2024, మే నుంచి నవంబర్ వరకు ఈ గౌరవ వేతనం విడుదల చేయనున్నారు. ఈ ఏడు నెలల కాలానికిగాను రూ. 30 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఏడు నెలలకు ఒకొక్క పాస్టర్‌కు రూ. 35, 000 చొప్పున లబ్ది చేకూరనుంది.2023 జనవరిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లతో ఆయన ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే.. గౌరవ వేతనం అందిస్తామని పాస్టర్లకు ఆయన హామీ ఇచ్చారు. ఆ క్రమంలో అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం హామీని అమలు చేసింది.2024 మే, జూన్ - మిగతా 2 లో

## గ్లోబల్ యంగ్ లీడర్‌గా

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు




- ★ వరల్డ్ ఎకనామిక్ ఫోరం యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన కేంద్రమంత్రి
- ★ అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్
- ★ ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వం కనబరిచిన యువ నాయకులను ఎంపిక

# మొదటిపేజీ తరువాయి

## 'గ్రూప్-1 నియామకాలు ఆపండి'



తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ పూర్తి అయ్యే వరకు గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని అధికారులకు ఆదేశించింది. అయితే ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ మాత్రం కొనసాగించొచ్చని ధర్మాసనం వెల్లడించింది.

## ట్రంప్ టారిఫ్ కారణంగా ప్రపంచ వాణిజ్యంలో క్షీణత




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల ప్రభావం కారణంగా ప్రపంచ వాణిజ్యం గణనీయంగా ప్రభావితమవుతుందని వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్(డబ్ల్యూటీఓ) వెల్లడించింది. ప్రస్తుతానికి ట్రంప్ టారిఫ్ అమలును 90 రోజుల పాటు తాత్కాలిక విరామం ప్రకటించినప్పటికీ ఈ ఏడాది ప్రపంచ సరుకుల రవాణా 0.2 శాతానికి తగ్గవచ్చని డబ్ల్యూటీఓ అభిప్రాయపడింది. ఇది ఇదివరకు అంచనా వేసిన 2.7 శాతం కంటే గణనీయమైన తగ్గుదల. 90 రోజుల విరామం అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకుని ఈ అంచనాను వెల్లడిస్తున్నట్టు డబ్ల్యూటీఓ పేర్కొంది. ఒకవేళ గడువు తర్వాత సుంకాలను అమలు చేస్తే ప్రపంచ వాణిజ్య వృద్ధి అదనంగా మరో 0.6 శాతం తగ్గుతుంది. తద్వారా అమెరికా పరస్పర సుంకాలు, ఫలితంగా ఇతర దేశాలు కూడా ప్రతీకార సుంకాలను ప్రకటిస్తే ఈ క్షీణత 1.5 శాతం మేర ఉంటుందని గ్లోబల్ ట్రేడ్ ఔట్‌లుక్ అండ్ డేటా నివేదికలో డబ్ల్యూటీఓ పేర్కొంది. అయితే, ఆ తర్వాత పరిస్థితులు మెరుగుపడి 2026లో ప్రపంచ వాణిజ్యం 2.5 శాతం వృద్ధితో రికవరీ అవగలదని వెల్లడించింది. సేవల రంగంపై నేరుగా టారిఫ్ ప్రభావం ఉండకపోయినా, ప్రతికూల ప్రభావం మాత్రం తప్పదు. సేవల ఎగుమతులు 2025లో 4 శాతం, 2026లో 4.1 శాతం పెరుగుతుందని అంచనా. విలువ పరంగా ప్రపంచ సరుకుల ఎగుమతులు గతేడాది 2 శాతం పెరిగి 24.43 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇదే సమయంలో ప్రపంచ సేవల ఎగుమతులు 9 శాతం వృద్ధితో 8.69 ట్రిలియన్ డాలర్లకు పెరిగాయని డబ్ల్యూటీఓ నివేదిక పేర్కొంది.c

## రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాల్సిందే



ఒకసారి వనాలను వీడిన వానరాలు మళ్ళీ అడవి బాట పట్టవు.. మంత్రి కీలక వ్యాఖ్యలు

ఈ సందర్భంగా బండి సంజయ్.. ఈడీ ఆఫీస్ వద్ద కాంగ్రెస్ నేతలు మాట్లాడింది వారి అభిప్రాయాలు కాదని, రాహుల్ గాంధీ రాసిచ్చిన స్క్రిప్ట్‌నే వారు చదివారని మండిపడ్డారు. అలాగే ప్రధాని నరేంద్రమోడీ , కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లపై కాంగ్రెస్ నేతలు వాడిన దుర్భాష కేవలం అవమానరమైనది మాత్రమే కాదని, ప్రజలు సైతం ఉలిక్కి పడే భాషను వాడారని అన్నారు. ఇది రాజకీయ దివాళా కోరుతనంతో చేసిన అవమానకరమైన ప్రవర్తన అని ఫైర్ అయ్యారు.

ఈ స్థాయి ప్రవర్తనను తెలంగాణ సమాజం నిశితంగా గమనిస్తోందని, దీనిపై రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ భేషరతుగా క్షమాపణలు చెప్పాలని కేంద్రమంత్రి డిమాండ్ చేశారు. ఇక దేశ ప్రజలంతా ఛీత్కరించుకుంటున్నారన్న నిరాశనో.. లేక దేశాన్ని ఇంకా దోపిడీ చేయలేకపోయామన్న పేరాశనో అని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అంతేగాక వివేకం, వ్యక్తిత్వం అన్నీ వదిలేసి ప్రధాని స్థాయిని మర్చిపోయి, మీ హుందాతనాన్ని కాపాడుకోలేక దిగజారుడు వ్యాఖ్యలతో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతల భాషను చూస్తే 2029 కాదు, యుగం గడిచినా మీ పార్టీ బతుకు అగమ్యగోచరమేనని కేంద్రమంత్రి అన్నారు.

## గుడ్ ఫ్రైడే వేళ.. పాస్టర్లకు గుడ్ న్యూస్



మాసాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడి బరిలో నిలిచాయి. దీంతో ఆంధ్రప్రదేశ్ ఓటరు ఈ కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేసుకొంటు వస్తున్న సంగతి తెలిసిందే.ఇప్పటికే కూటమి ప్రభుత్వం పలు హామీలను అమలు చేసింది. మరికొన్ని హామీలు అమలు చేయాల్సి ఉంది. మరోవైపు.. గత జగన్ ప్రభుత్వం సంక్షేమం పేరుతో పలు పథకాల రూపంలో ప్రజలకు లబ్ది చేకూర్చింది. దీంతో ఖజానా పూర్తిగా ఖాళీ అయింది. దీంతో ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు.. అమల్లో కొంత ఆలస్యం అవుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే పలు పథకాలను సీఎం చంద్రబాబు ప్రారంభించి అమలు చేస్తూ వస్తున్న విషయం విధితమే.

# తొలి రోజే రూ.1000 కోట్ల ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

30 వేల ఉద్యోగాలు : ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుతో జపాన్‌తో పాటు వివిధ దేశాల కంపెనీల ద్వారా దాదాపు రూ.5 వేల కోట్ల పెట్టుబడులు రావచ్చనే అంచనా ఉంది. ఫ్యూచర్‌సిటీలో మొదటి ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు మారుబెనీ కంపెనీ ముందుకు రావడం సంతోషకరమన్న సీఎం రేవంత్‌రెడ్డి, దీనివల్ల సుమారు 30 వేల ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు.మారుబెనీ కంపెనీ దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్?ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుపై లెటర్ ఆఫ్ ఇంటెంట్?పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, మారుబెనీ కంపెనీ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. జపాన్ పరిశ్రమలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేయనున్నారు.

**ఏరోస్పేస్, డిఫెన్స్ :** మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెట్టనుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ



పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. సుమారు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.తమ స్వస్థలంగానే : తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశా లున్నాయని, మారుబేని కంపెనీకి ప్రభుత్వం తరఫున తగిన మద్దతు ఉంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. భారత్‌తో జపాన్‌కు అనేక ఏళ్లుగా స్నేహ సంబంధాలు ఉన్నందున పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని సీఎం అన్నారు. తెలంగాణను, హైదరాబాద్?ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న విధానాలను మారుబేని నెక్ట్స్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ అధికారి దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించిన ఆయన, రాష్ట్రంలోని అవకాశాలను వినియోగించుకునేందుకు ముందు వరుసలో ఉంటామన్నారు

# గ్లోబల్ యంగ్ లీడర్‌గా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

మొదటిపేజీ తరువాయి

వరల్డ్ ఎకనామిక్ ఫోరం 'యంగ్ గ్లోబల్ లీడర్' జాబితాలో టీడీపీ ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వం కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు.దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా 'యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందని అన్నారు. నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని కేంద్రమంత్రి రామ్మోహన్ అన్నారు.2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్ నాయుడు 2024 నుంచి ప్రధాని మోదీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖ కొత్త పుంతలు తొక్కుతోంది. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు.

**ఫిషింగ్ హార్బర్, జెట్టీలు ఏర్పాటు చేయాలి - కేంద్రాన్ని కోరిన రామ్మోహన్**

తెలుగువారికి గర్వకారణం: ప్రపంచ ఆర్థిక ఫోరమ్ ద్వారా 2025 సంవత్సరానికి యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి, ముఖ్యంగా తెలుగు సమాజానికి గర్వకారణమని అన్నారు. ప్రజా సేవ పట్ల రామ్మోహన్ అంకితభావం మన దేశ యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని తెలిపారు.మంత్రి నారా లోకేశ్ అభినందనలు: యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. రామ్మోహన్ నాయుడు యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావటం




రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమని చెప్పారు. ప్రధానమంత్రి మోదీ, సీఎం చంద్రబాబు నుంచి ప్రేరణ పొందడం సంతోషంగా ఉందని అన్నారు. వారి దార్శనికత, నాయకత్వం మన దేశానికి ఉజ్వల భవిష్యత్తును రూపొందిస్తూనే ఉన్నాయని వెల్లడించారు. రామ్మోహన్ నాయుడు ముమ్ముందు మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు

# జగన్ అక్రమాస్తుల కేసులో ఈడీ కొరడా

మొదటిపేజీ తరువాయి

జారీ చేసింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి లీజుల దాల్మియాకు అక్రమంగా కట్టబెట్టారని అభియోగం. దాల్మియా నుంచి జగన్ సుమారు 150 కోట్ల రూపాయలు ముడుపులు తీసుకున్నారన్న సీబీఐ ఛార్జిషీట్ ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసు విచారణ చేస్తోంది.అటాచ్‌మెంట్ ఉత్తర్వులు ఈ నెల 15న రాత్రి దాల్మియా సిమెంట్స్‌కు అందాయి. కొనుగోలు చేసినప్పుడు ఆ భూమి విలువ రూ.377 కోట్లుగా దాల్మియా సిమెంట్స్ పేర్కొంది. కడప జిల్లా మైలవరం మండలంలోని తలమంచిపట్నం, నవాబ్ పేటలో 407 హెక్టార్లలో సున్నపురాయి గనుల లీజుల కేటాయింపులోఅక్రమాలు జరిగాయని సీబీఐ, ఈడీ అభియోగం. జగన్ ప్రోద్భలంతో నిబంధనలకు విరుద్ధంగా దాల్మియా సిమెంట్స్‌కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కట్టబెట్టినట్లు సీబీఐ దర్యాప్తులో తేలింది. ప్రతిఫలంగా జగన్‌కు దాల్మియా నుంచి రూ.150 కోట్ల




ముడుపులు అందినట్లు సీబీఐ ఆరోపణ.2013లో సీబీఐ ఛార్జిషీట్: రఘురాం సిమెంట్స్‌లో షేర్ల రూపంలో రూ.95 కోట్లు హవాలా మార్గంలో మరో రూ.55 కోట్లు దాల్మియా ఇచ్చినట్లు సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. మరో రూ.85 కోట్లు హవాలా మార్గంలో చేర్చాలని భావించినప్పటికీ సీబీఐ కేసు నమోదు కావడంతో నిలిచిపోయినట్లు తెలపింది. జగన్, విజయసాయిరెడ్డి, పునీత్ దాల్మియా, సబితా ఇంద్రారెడ్డి, శ్రీలక్ష్మి, రాజగోపాల్ తదితరులపై 2013లో సీబీఐ ఛార్జిషీట్ వేసింది. దీని ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతోంది.స్టే ఉత్తర్వులు ఉన్నందున చాలా కాలం ఈడీ కేసు విచారణ ముందుకు సాగలేదు. తాజాగా ఈడీ ఆస్తులు అటాచ్ చేసింది. జగన్ అక్రమాస్తుల కేసులో ఈడీ ఇప్పటి వరకు 9 ఛార్జిషీట్లు దాఖలు చేసింది. భారతీ సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్ కేసుల్లో పలుమార్లు ఛార్జిషీట్లు వేసేందుకు ప్రయత్నించగా సాంకేతిక లోపాలు ఉండడంతో న్యాయస్థానం వెనక్కి పంపించింది. త్వరలో ఛార్జిషీట్లు దాఖలు చేసేందుకు ఈడీ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

మొదటిపేజీ తరువాయి

ఉత్తర్వులను న్యాయశాఖ కార్యదర్శి జి. ప్రతిభా దేవి జారీ చేశారు.ఎస్సీ వర్గీకరణలో భాగంగా రెల్లి, మాల, మాదిగ ఉపకులాలను ఏబీసీ కేటగిరీలుగా విభజించారు. రెల్లి ఉపకులాలకు 1 శాతం, మాల ఉపకులాలకు 6.5 శాతం, మాదిగ ఉపకులాలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం ఈ గెజిట్ జారీ చేసింది. విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఈ రిజర్వేషన్లను వర్తింపచేసేలా ప్రభుత్వం ఈ ఆర్డినెన్సును జారీ చేసింది. త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్?ను కూడా ఈ వర్గీకరణను పరిగణనలోకి తీసుకునే జారీ చేయనున్నారు.జిల్లా యూనిట్‌గా వర్గీకరణ : ఎస్సీ వర్గీకరణ అంశంపైనా ఇటీవలే కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. దీనిపై ఇటీవల రాజీవ్‌రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ క్రమంలో దీనికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రాన్ని యూనిట్‌గా వర్గీకరణ చేయాలని కమిషన్? నివేదిక ఇచ్చింది. జిల్లాను యూనిట్‌గా వర్గీకరణ చేయాలన్న ఎమ్మెల్యేల ప్రతిపాదనపై చర్చించింది. ఈ నేపథ్యంలోనే 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణకు మంత్రివర్గం నిర్ణయించింది. 2026 జనాభా లెక్కలు వచ్చాక జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా బుడగజంగాలు, మరో కులాన్ని ఎస్సీల్లో చేర్చేందుకు తీర్మానం చేయాలని నిర్ణయం తీసుకుంది.ఎస్సీ వర్గీకరణకు గవర్నర్ ఆమోదం : ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వానికి గత నెలలో ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదిక ఇచ్చారు. ఉమ్మడి జిల్లాల్లో ఎస్సీ వర్గీకరణపై విచారణ చేసి సీఎస్ విజయానంద్?కు రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికను అందించారు. ఎస్సీ వర్గీకరణలో



భాగంగా రిజర్వేషన్ విధానం, ఎస్సీల్లో ఉపవర్గాల ఆర్థిక స్వావలంబన తదితర అంశాలపై ఏక సభ్య కమిషన్ అధ్యయనం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల నుంచి విజ్ఞప్తులు, అభ్యర్థనలు, అభిప్రాయ సేకరణపై ఏక సభ్య కమిషన్?ను జరిపారు. ఈ నివేదిక ఆధరంగా ఎస్సీ వర్గీకరణ అంశపై కేబినెట్?లో చర్చించి ఆమోదించారు. తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది.

# ఫాస్ట్‌ట్యాగ్ యుగానికి వీడ్కోలు..

మొదటిపేజీ తరువాయి

దేశంలో ప్రస్తుతం అమల్లో ఉన్న ఫాస్ట్‌ట్యాగ్ వ్యవస్థ ఇకపై బంద్ కానుంది.జిపియస్ ఆధారిత టోల్ వసూళ్ల విధానం జియస్‌యస్‌యస్ ప్రవేశపెట్టడం ద్వారా దేశంలో రోడ్డు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది. దీంతోపాటు టోల్ ప్లాజాల వద్ద రద్దీ సమస్యలు కూడా ఉండవు.దేశంలో జాతీయ రహదారులపై టోల్ ఫీజుల వసూళ్ల విధానంలో కీలక మార్పు రానుంది. ఈ క్రమంలో ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఫాస్టాగ్ వ్యవస్థ స్థానంలో, ఆధారిత టోల్ వసూళ్ల విధానం ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ మార్పు వాహనదారులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించనుంది. అంటే గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్. ఇది ఉపగ్రహాల ద్వారా వాహనాల స్థానాన్ని ట్రాక్ చేసి, ప్రయాణించిన దూరం ఆధారంగా టోల్ ఫీజును లెక్కించేందుకు ఉపయోగించే టెక్నాలజీ. ఈ విధానం ద్వారా టోల్ ప్లాజా వద్ద వాహనాలు ఆగాల్సిన అవసరం లేకుండా, ఆటోమేటిక్‌గా టోల్ వసూళు జరుగుతాయి.

**ఎలా పనిచేస్తుంది**

వాహన స్థానం గుర్తింపు: సిస్టమ్‌ల ద్వారా వాహనం ఖచ్చితమైన స్థానాన్ని గుర్తిస్తారు

ప్రయాణ దూరం లెక్కింపు: వాహనం ఎక్కడ ప్రవేశించింది, ఎక్కడ బయటపడిందో తెలుసుకుని, మొత్తం ప్రయాణ దూరాన్ని లెక్కించవచ్చు

టోల్ ఫీజు లెక్కింపు: ప్రయాణించిన దూరం ఆధారంగా టోల్ ఫీజును లెక్కించి, వాహనదారుడు లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా డిజిటల్ వాలెట్ నుంచి ఆటోమేటిక్‌గా డబ్బు కట్ అవుతుందిఈఈఇకపై టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. దీంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ సమస్యలు తగ్గుతాయి. ప్రయాణించిన దూరం ఆధారంగా టోల్ ఫీజులు లెక్కించబడతాయి. కాబట్టి తక్కువ దూరం ప్రయాణించే వాహనదారులకు న్యాయమైన ఛార్జీలు ఉంటాయి. టోల్ ప్లాజా వద్ద ఆగాల్సిన అవసరం లేకుండా, ఆటోమేటిక్‌గా టోల్ ఫీజులు వసూలు చేయబడతాయి. కాబట్టి ఎలాంటి ఇబ్బంది ఉండదు.




**అమలు ప్రణాళిక**

ప్రస్తుతం, వ్యవస్థను పలు జాతీయ రహదారులపై ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఉదాహరణకు కర్ణాటకలోని బెంగళూరు-మైసూరు జాతీయ రహదారి , హర్యానాలోని పానిపట్-హిసార్ జాతీయ రహదారి వంటి మార్గాల్లో వ్యవస్థను అమలు చేస్తున్నారు. రానున్న రోజుల్లో మే 1 నుంచి దేశవ్యాప్తంగా వ్యవస్థను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మార్పు ద్వారా టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఎదురుచూసే సమయం ఉండదు. దీంతో వాహనదారుల ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారుతుంది.?

**ప్రయోజనాలు**

టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగాల్సిన అవసరం ఉండదు, రద్దీ సమస్యలకు చెక్

ప్రయాణ సమయంలో సమయాన్ని ఆదా చేసుకోవచ్చు. ఎందుకంటే టోల్ ప్లాజా వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు

ప్రయాణించిన దూరం ఆధారంగా టోల్ ఫీజులు లెక్కించబడతాయి. కాబట్టి వాహనదారులకు న్యాయమైన ఛార్జీలు విధిస్తారు

టోల్ వసూళ్లు పారదర్శకంగా జరుగుతాయి. కాబట్టి వాహనదారులు ఎక్కడ, ఎప్పుడు టోల్ చెల్లించారో ఈజీగా తెలుసుకోవచ్చు.?

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

శుక్రవారం 18 - 04 - 2025

# జైలర్ నిర్లక్ష్యంతోనే రిమాండ్ ఖైదీ మృతి..

**కుటుంబ సభ్యులు, గ్రామస్తుల ఆరోపణ**

**పోలీస్ స్టేషన్ ముందు కుటుంబ సభ్యులు, గ్రామస్తుల భైఠాయింపు...**



**ముధోల్, ఏప్రిల్ 17,( తెలంగాణ సేన న్యూస్ ):** ఆదిలాబాద్ జైల్లో ముధోల్ మండల కేంద్రానికి చెందిన సిందే సాయినాథ్(32) ఖైదీగా ఉన్న వ్యక్తి చనిపోవడంతో ఒక్కసారిగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ముందు న్యాయం కావాలని బైఠాయించారు. సిందే సాయినాథ్ అనుమానాస్పద మృతికి జైలరే కారణమని ఆరోపించారు. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం, గత ఫిబ్రవరి నెలలో ఒక కేస్ విషయంలో సిందే సాయినాథ్ తో పాటు ముగ్గురు వ్యక్తులు ఆదిలాబాద్ జైలుకు తరలించారు. అప్పటినుండి జైలుకు వెళ్లి చూడడానికి జైలర్ అనుమతి ఇబ్బలేదని పేర్కొన్నారు. నాలుగు సార్లు బెయిల్ కు దరఖాస్తు చేసుకున్న బెయిలు మంజూరు కాలేదు. చనిపోయిన తర్వాత చాకచక్యంగా బెయిలు మంజూరు చేశారని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆరోపించారు. జైలులో ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో రిమ్స్ ఆస్పత్రి తీసుకువెళ్లగా హైద్రాబాద్ గాంధీకి రిఫర్ చేశారు.సిందే సాయినాథ్ ఆరోగ్యం బాగాలేదని రెండు రోజుల క్రితం ఆదిలాబాద్ జైలు నుండి సమాచారం రాగానే హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి వెళ్లామని, అప్పుడు సిందే సాయినాథ్ ను కాళ్లకు గోలుసులతో కట్టేసి ఉంచారని తెలిపారు. పూర్తి స్పృహలో లేకుండా ధీనావస్థలో ఉన్నాడని తెలిపారు. జైలుకు వెళ్లే ముందు పూర్తి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, జైలుకు ఆరోగ్యంగా వెళ్లిన వ్యక్తి చనిపోవడం ఏమిటని ప్రశ్నించారు. జైలర్ పూర్తి నిర్లక్ష్యంతో జైలులో ఉన్న సిందే సాయినాథ్ చనిపోవడమనేది పూర్తిగా జైలర్, సిబ్బంది నిర్లక్యమేనని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతునికి భార్య,ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం నుంచి కుటుంబానికి ఆదుకోవడానికి స్పష్టమైన హామీ ఇచ్చేదాక కదిలేది లేదని బైఠాయించారు.చట్ట పరంగా జ్యూడిషల్ దర్యాప్తు జరుగుతుంది.... సి.ఐ మల్లేష్, ఎస్సై సంజీవ్ ఆదిలాబాద్ జైలులో రిమాండ్ లో ఉన్న ఖైదీ చనిపోవడం వల్ల చట్ట పరంగా జ్యూడిషల్ దర్యాప్తు జరుగుతుందని పేర్కొన్నారు.

# ట్రిబుల్ ఐటీ బాసర కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన: "ప్రతిభకు తగ్గ గుర్తింపు" డిమాండ్‌తో 9వ రోజు



**బాసర తెలంగాణ సేన ఏప్రిల్ 16 :** నిర్మల్ జిల్లా:- బాసర రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ( ట్రిబుల్ ఐటీ), బాసరలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన కార్యక్రమం తొమ్మిదో రోజుకు చేరుకుంది. "ప్రతిభకు తగ్గ గుర్తింపు" అనే శక్తివంతమైన నినాదంతో, తమ సేవలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఫ్యాకల్టీ సభ్యులు తమ ఆందోళనను మరింత ఉధృతం చేశారు.తమ అర్హతలు, సామర్థ్యాలను ప్రదర్శిస్తూ, ప్రొఫెసర్లు తమ అత్యున్నత విద్యార్హతలుపీహెచ్‌డీ డిగ్రీలు, పోస్ట్-డాక్టరల్ సర్టిఫికెట్లు, గోల్డ్ మెడల్స్‌ను మీడియా ముందు ఆవిష్కరించారు, తమ సేవల విలువను ప్రభుత్వానికి స్పష్టం చేస్తూ. 10 నుంచి 20 సంవత్సరాల సుదీర్ఘ సేవ, యూజీసీ మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగిన నియామకాలను గుర్తు చేస్తూ, తమను రెగ్యులరైజ్ చేయాలని వారు గట్టిగా కోరారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో తమ సమస్యలపై గళమెత్తిన విషయాన్ని ప్రొఫెసర్లు ప్రస్తావిస్తూ, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ తమ ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 21ను తక్షణం రద్దు చేయాలని, తమ ఉద్యోగాలను రక్షించాలని వారు కోరుతున్నారు, ఈ ఆదేశం తమ జీవనోపాధిని ప్రమాదంలోకి నెట్టివేస్తోందని ఆరోపిస్తూ.

**నినాదాలు, ప్లకార్డులతో ఉధృత నిరసన**

ప్లకార్డులు, శక్తివంతమైన నినాదాలతో యూనివర్సిటీ ముందు జరిగిన ఈ నిరసనలో అసోసియేషన్ సభ్యులు ఉపేందర్, కృష్ణ ప్రసాద్, డాక్టర్ కుమార్ రాగుల, డాక్టర్ పావని, డాక్టర్ శ్వేత, శ్రీకాంత్, డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ రాకేష్ రోషన్, డాక్టర్ విట్టల్, డాక్టర్ కాశన్న, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విధులను బహిష్కరించి, రోడ్డుపై ధర్నాలు చేస్తూ, తమ హక్కుల కోసం పోరాడుతున్నారు.

# రైతులకు మేలు చేసే భూ భారతి చట్టం

**భూ సమస్యలు లేని గ్రామాలు ఉండాలనే దృఢ సంకల్పం**

**యజమానికి సర్వహక్కులు కల్పించే చట్టం**

**ఆధార్ తరహా లో భూధార్ కార్డు**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 17 :** భూ భారతి చట్టం, రైతులకు మేలు చేసే విధంగా, సమస్యలు పరిష్కరించేందుకు అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు .గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం పై ప్రజలకు అవగాహన సదస్స లో కలెక్టర్ హనుమంతరావు, అదనపు రెవెన్యూ కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని నిర్వహించారు.సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ,భూమి ఉన్న వారి అందరికీ ఎటువంటి సమస్యలు లేకుండా,భద్రత కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని వివరించారు.చట్టం పై గ్రామ గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నామని, భూమి సమస్యలు గతంలో చాలా ఉండేవని , అధికారుల చుట్టూ తిరిగిన పరిష్కారం దొరకకపోవడంతో, కోర్టుల ను ఆశ్రయించి, ఆర్థికంగా ,మానసికంగా నష్టపోయే పరిస్థితులను అర్థం చేసుకున్న ప్రభుత్వం ,నిజమైన రైతుకు మేలు చేసేందుకు భూ భారతి చట్టం ఎంతగానో ఉపకరిస్తుంది అన్నారు.అన్ని గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించడంతో ,భూ సమస్యలు సులభతరంగా పరిష్కరించుకోవచ్చు అన్నారు. తద్వారా రైతులకు ప్రభుత్వం పెద్ద పీఠం వేసిందన్నారు. రైతుల భూ సమస్యలు మార్పులు చేర్పులు, మ్యుటేషన్, ఇతర సమస్యలకు ఈ భూ భారతి చట్టం, ఎంతగానో ఉపకరిస్తుంది అన్నారు.భూ సమస్య లేని గ్రామాలుగా ఉండాలనే దృఢ సంకల్పన తో ప్రభుత్వం ముందుకెళుతుంది అన్నారు. సర్వహక్కులు భూమి యజమానికి ఉండే విధంగా ముఖ్యమంత్రి ఆలోచన చేసి ఈ చట్టాన్ని రూపకల్పన చేయటం అట్లా అభినందనల ను తెలిపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి మనిషికి ఆధార్ మాదిరిగానే భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూధర్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు.

**భూ భారతి చట్టం ద్వారా ఇబ్బందులు తొలిగిపోతాయి: కలెక్టర్**

భూ సమస్య పై ఒక వ్యక్తి చేసుకున్న దరఖాస్తు, కబ్జా మాత్రం సగం సగం పంచుకున్నారని, పట్టా మాత్రం ఇతరుల పేరు మీద నమోదు కావడంతో దాన్ని పరిష్కారం కు గతంలో చట్టం లేనందున కోర్టుకు పంపడం అక్కడ కూడా కొన్ని పరిష్కారం కాకపోవడం వంటి రకరకాల సమస్యలు ఉండేవని, ఇప్పుడు ధైర్యంగా భూ భారతి చట్టం ద్వారా ఇబ్బందులు పోతాయని , అప్పిలేట్ అధికారిగా రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవో ఉంటారని, ఏమైనా భూ సమస్యల పై అన్యాయం జరిగితే ఆర్డిఓ సవరించి చట్టం ద్వారా న్యాయం జరిగేలా చేస్తారన్నారు. రైతులకే వరకే ధైర్యం కాదని, అధికారులకు పరిష్కరించేందుకు చట్టం ఒక ధైర్యం అని కలెక్టర్ వివరించారు. ప్రజలు భూ సమస్యల వల్ల కార్యాలయాలు,అధికారుల చుట్టూ తిరగకుండా ఏమైనా భూ సమస్య ఉంటే సులభతరంగా పరిష్కరించుకోవచ్చుని , స్థానిక తహసిల్దార్ పరిధిలో కాకపోతే ఆర్డీవో పరిధిలో పరిష్కారం జరుపుతారని, ఆర్డీవో పరిధిలో కూడా పరిష్కారం కాకపోతే కలెక్టర్ స్థాయిలో పరిష్కరిస్తారని, కలెక్టర్ స్థాయి లో కూడా కాకపోతే సీసీఎల్ఏ ద్వారా పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ భూ.భారత్ చట్టం ద్వారా పేదలకు న్యాయం చేసే చట్టం తెచ్చినందుకు ప్రభుత్వంకు అభినందనలు తెలపాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. నిజమైన నిరుపేదలకు అన్ని రకాల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం తొ సాధ్యం అని తెలిపారు.జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు పోవడానికి ప్రభుత్వం భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూధార్ కార్డులు దశల వారిగా అందిస్తుందన్నారు. ప్రజలకు, రైతులకు నాలుగు భూములు ఉంటే నాలుగు భూధార్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాలలో ప్రతి పేదవారికి ఈ చట్టం ద్వారా భూ సమస్య పోవడానికి ఈ చట్టం శాశ్వత చిరునామా అని అన్నారు. గ్రామాలలో రైతులు భూమి సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వం ఆలోచన చేసి భూ భారతి చట్టం ద్వారా ప్రజలకు మేలు చేసే విధంగా నియమాలు రూపొందించిందని అన్నారు. అవగాహన సదస్సులో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, సంబంధిత తహసిల్దార్ , ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి



**మహుబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన ఎప్రిల్ :** సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం రోజున మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి సుప్రీంకోర్టు 2016లో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన తీర్పును అమలు చేయడం లేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రావ్యాప్తంగా దాదాపు 60 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు ఉన్నారని,వారు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామం లోని అన్నిరకాల పనులు చేస్తున్నారు. అటువంటి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వకుండా ఇవ్వటం లేదన్నారు.కేవలం 9500 ఇచ్చి సంవత్సరాల తరబడి వారిని శ్రమ దోపిడీ చేస్తున్నదని పీఫ్ కానీ, ఈ ఎస్ ఐ కానీ లేదని అన్నారు. మేము అధికారం లోకి వస్తే వెంటనే పర్మినెంట్ చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని నాటి ప్రతిపక్ష నేటి అధికార కాంగ్రెస్ పార్టీ కార్మికుల సమ్మె స%శీ%దర్భంగా ఇచ్చిన హామీ పదిహేను నెలలు గడుస్తన్నా కూడా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శలు చేశారు. కనీసం ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు కూడా ఇవ్వడం లేదు. ప్రతి రెండు నెలలకు ఒక సారి వేతనాలకోసం కార్మికులు ఆందోళనలు చేయవలసిన దుస్థితి వస్తున్నదని ఆవేదన వ్యక్త%శీ% చేసినారు. కార్మికుల సమస్యలు పరిస్కారం కావాలంటే ప్రతినిత్యం పోరాటం చేయాలనీ అందుకు ప్రతి కార్మికుడు సిద్ధంగా ఉండాలని రవి మాట్లాడుతు ధర్నా టోకెన్ సమ్మె చేయాలని టోకెన్ సమ్మె పిలుపులో భాగంగా ఈ నిరసన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. %ఖజ×% జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్ల కంటి సూర్యం మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కార్మికులు చైతన్యవంతమై తమ హక్కుల కోసం పోరాటంలో ముందు బాగా నిలబడాలని అన్నారు అందులో భాగంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జీపీ కార్మిక యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పాడియా బీకు ఈ ధర్నాకు అధ్యక్షత వహించగా గుండాల సోమ నరసయ్య వెంకన్న రాము రమేష్ లక్ష్మయ్య వెంకటయ్య లక్ష్మయ్య వెంకన్న యాకయ్య లక్ష్మీ స్వరూప వెంకటమ్మ తదితరులు పాల్గొని ప్రసంగించగా జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ తిప్పోత్సవం, జిల్లా పంచాయతీరాజ్ అధికారి డిపిఓలకు వినతిపత్రం ఇచ్చారు. డిమాండ్లను పరిష్కరిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది.

# భూభారతితో భూ సమస్యలకు పరిష్కారం

**ధరణి వల్ల రెవెన్యూ శాఖలో చిక్కులు**

**పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి నాంది**

**నేను కూడా భూభారతిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటా**

**జడ్చర్ల భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారు**

**ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి గారు, భూమి సునీల్ గారు.**




**జడ్చర్ల, ఏప్రిల్ 17 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న భూభారతి పోర్టల్ ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు స్పష్టం చేశారు. గురువారం జడ్చర్ల కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజాపాలనలో ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయనే దానికి భూభారతి ముఖ్య ఉదాహరణ అని వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ పరిపాలనలో ధరణి పోర్టల్ ద్వారా రెవెన్యూ శాఖలో అనేక చిక్కులు ఏర్పడ్డాయని విమర్శించారు. అధికారులు భూ సమస్యలను పరిష్కరించడంలో ధరణి పోర్టల్ ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి రెవెన్యూ శాఖకు ప్రజలకు మధ్య సంబంధాలు లేకుండా చేశారని తెలిపారు. ప్రతిరోజు హైదరాబాద్ లోని నా నివాసానికి ఎంతోమంది భూ సమస్యలపై వస్తుంటారని అనిరుధ్ రెడ్డి గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన భూ ఫిర్యాదులన్నిటిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ గారికి పంపించి వాటిని పరిశీలన చేయాలని కోరానని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉన్న మా యొక్క భూ సమస్యలే పరిష్కారం కావడం లేదనీ, పేద ప్రజల భూ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఆయన వివరించారు.నేను కూడా భూభారతిలో నా యొక్క భూ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటానని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. భూభారతిపై నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అధికారులతో కలిసి వెళ్లి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## అబాకస్ లో రబింద్రా విద్యార్థుల ప్రతిభ



**ముధోల్: ఏప్రిల్ 17 : తెలంగాణ సేన న్యూస్ :** మండల కేంద్రమైన ముధోల్లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో విశ్వం ఎడ్యుటెక్ హైదరాబాద్ వారు నిర్వహించిన అబాకస్ పోటీలలో రబింద్ర విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఇందులో మొత్తం 24 మంది విద్యార్థులలో 12 మందికి గోల్డ్ మెడల్ సాధించగా 12 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రబింద్ర పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ మా విద్యార్థులు ఆబాకస్ లో అత్యదికంగా గోల్డెమెడల్లు, సిల్వర్ మెడల్ సాధించడం చాలా గర్వకారణం అని, విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి మా పాఠశాల ఎలప్పుడు కృషి చేస్తుందని, విద్యార్థులను ఉత్తములుగా తీర్చదిద్దడమే మా ధ్యేయమని అన్నారు. విద్యార్థులను అభినందించారు. మెడల్, ప్రశంస పత్రాలను అందజేశారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులకు, విశ్వం ఎడ్యుటెక్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, ఉపాధ్యాయులు ప్రతాప్. గంగాధర్ సంధ్య మేడం , విద్యార్థులు, తదితరులు పాల్గోన్నారు.

## ఏది పడితే అది వాగడం కేటీఆర్ కు అలవాటు

**సుప్రీం కోర్టు నిర్ణయం తప్పుదోవ పట్టిస్తున్న బి ఆర్ ఎస్, బిజెపి**

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 17 :** మైకు ముందు వాగడం కేటీఆర్ కు అలవాటు అయిపోయిందని, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నుంచి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోల్పోయిన అప్పటి నుంచి కేటీఆర్ కి నిద్ర పట్టడం లేదు అని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డిని గద్దె దింపాలి అని ,ఏదో ఒక సాకుతో నిత్యం పని కట్టుకొని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు అని,ఆక్షేపణ వ్యక్తం చేశారు.కేటీఆర్ కి ఆలోచన అవగాహన లేదు అని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ నాయకుల ప్రెస్ మీట్ జోకర్ల మాదిరిగా మారిపోయారు అని దుయ్య పుట్టారు.నిత్యం సీఎం రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీనీ దూషించడాని కే కేటీఆర్ అండ్ కో ప్రెస్ మీట్ లు పెడుతున్నారు అని విరుచుకుపడ్డారు.సుప్రీం కోర్టు నిర్ణయాన్ని తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ ,బిజెపి నాయకులు వ్యవహరిస్తున్నారు అని విమర్శించారు. మాకు మా ప్రభుత్వానికి చట్టం పైన అపారమైన గౌరవం ఉన్నది అని వివరించారు. సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ పూర్తి నివేదిక ఇవ్వడానికి 4 వారాల సమయం అడిగింది అని తెలిపారు.ఆ నివేదికపైన సుప్రీం కోర్టు ఎలాంటి తీర్పు ఇంకా ఇవ్వలేదు అని పేర్కొన్నారు.కోర్టు సీరియస్, కోర్టు మొట్టికాయలు అనేవి కేవలం ఇది బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారం మాత్రమే అని అసహనం వ్యక్తం చేశారు.సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలపై మా పార్టీ అధినాయకత్వం న్యాయ పరంగా నిపుణులతో ముందుకు వెళ్తుందని అన్నారు.

## సకాలంలో వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న కార్మికులు



**నిర్లక్ష్యంగా మునిసిపల్ కమిషనర్**

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 17 :** మున్సిపల్ కార్మికులకు సకాలంలో వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సి ఐ టి యు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు ఆందోళన వ్యక్తం చేశారు.సి ఐ టి.యు ఆధ్వర్యంలో, మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్ వినతిపత్రం సమర్పించారు.మున్సిపాలిటీలో పని చేస్తున్న , కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు పట్ల ,అధికారుల నిర్లక్ష్యం వల్ల వేతనాలు రాక జీవనము కష్ట తరంగా మారుతుందని అన్నారు. , పట్టణంలోని వీధులను శుభ్రం చేసి, ప్రజల ను అనారోగ్యాలకు గురికాకుండా చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రతినెల ట్రెజరీ వేతనాలు చెల్లించడం ద్వారా, కార్మికులు ఇబ్బందుల పాలు అవుతున్నారని, ట్రెజరీ ద్వారా వేయడం వల్ల ఆ డబ్బులను ఇతర వాటికి ఖర్చు చేస్తున్నారని ధ్వజమెత్తారు .గత కమిషనర్ నేరుగా కార్మికుల ఒక యూనిటీ గా చేసి నేరుగా చెల్లించే వారిని, బ్యాంకు ద్వారా చెల్లించే వారిని ప్రస్తుత నూతన కమిషనర్ ట్రెజరీ తో చెల్లింపుల వల్ల కార్మికులకు వేతనాలు సకాలంలో అందక నానా ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పనిముట్లు సబ్బులు నూనెలు డ్రెస్సులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నరని ఈ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కార్యక్రమంలో నాయకులు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామచందర్ ,రామచందర్, రవి, నర్సింహ, రాజయ్య, శాంతమ్మ, శాంతం, వరమ్మ, లక్ష్మీ ,నిర్మాణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి

**సమస్యల పరిష్కారానికి పెద్దలను ఆందోళన చేపడుతాం**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పండు**

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 17 :** గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేత్తనాల ను వెంటనే చెల్లించాలని ,సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు డిమాండ్ చేశారు.గురువారం సుందరయ్య భవనంలో, తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ , ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బిక్షం అధ్యక్షతన జరిగింది.పాండు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు..గ్రామ పంచాయతీల లో పనిచేస్తున్న కారోబార్, బిల్ కలెక్టర్, పారిశుద్ధ కార్మికులు ,ఎలక్ట్రిషన్ తదితర సిబ్బందికి సంవత్సర కాలం నుంచి వేతనాలు చెల్లించకుండా కార్మికులతో పని చేయించుకోవడం సరి అయింది కాదని ,గత ప్రభుత్వం కార్మికుల సమస్యలు పట్టించు కోలేదనే అధికారంలోకి కాంగ్రెస్ వచ్చింది అన్నారు. వేతనాలు సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పినా సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ, సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని , ఒక నెల మొదలు పెడితే సంవత్సరం వరకు జిల్లాలో అనేక గ్రామాల్లో బకాయిలు గా ఉన్నాయని వెంటనే బకాయిలు చెల్లించాలని తెలిపారు.ఈ సమావేశంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ గ్రామపంచాయతీ వర్కర్స్ , ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి ,రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ ,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్, నాయకులు స్వామి, సలీం ,కిష్టయ్య ,రాము, బుజ్జమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## 21న భూభారతిపై రైతులకు అవగాహన సదస్సు

**స్థానిక తాసిల్దార్ పవన్ చంద్ర , రైతులందరూ హాజరు కావాలి..**



**తెలంగాణ సేన ఏప్రిల్ 17 :** నిర్మల్ జిల్లా :-బాసర మండల కౌట గ్రామంలో రైతు సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "భూభారతి" అనే కొత్త భూ సేవల డిజిటల్ ప్లాట్ ఫామ్ ను ఏప్రిల్ 14వ తేదీన అధికారికంగా ప్రారంభించిన సంగతి విధితమే. దీన్ని సోమవారం 21 వ తారీకు బాసర మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో భూభారతి అమలు విధానాలు, రైతులకు మేలు, సాంకేతిక సమీకరణాలపై సమగ్రంగా చర్చించడం జరుగుతుందని, రైతులందరూ హాజరుకావాలని స్థానిక తాసిల్దార్ పవన్ చంద్ర. అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం, భూ లావాదేవీలకు సంబంధించిన సమాచారం, రైతులకు ప్రజలకు సులభంగా వేగంగా అందుబాటులో ఉంచడం ఇలాంటి ప్రతి సమస్య గురించి అవగాహన కలిగించినట్లు తెలిపారు. కావున మండలంలోని రైతులందరూ సోమవారం బాసర మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం వద్దకు హాజరు కావాలని కోరారు.

## నిబద్ధత, సమయపాలన కు నిదర్శనం మామిండ్ల మురళి: ఏం ఈ ఓ. సారయ్య సమాజాన్ని తీర్చిదిద్దే వృత్తి ఉపాధ్యాయ



**వేములసాంబయ్యగౌడ్**

**నర్సంపేట తెలంగాణ సేన :** ఈ రోజు నర్సంపేట పట్టణం లోని జడ్ పి స్ స్ మాడల్ పాఠశాల ఉపాధ్యాయ మామిండ్ల మురళి పదవి విరమణ కార్యక్రమానికి %ఎవశీ%. కొర్ర సారయ్య, మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శాంతకుమారి గారు అధ్యక్షత వహించగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు గుంటి రాంచందర్,ఈదునూరి రవీందర్ రెడ్డి, %ంఎ%సర్దార్, నెల్లుట్ల భాస్కర్,రిటైడ్ %ఎవశీ% గండి లింగయ్య, సోమేశ్వర్,కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయ నందగోపాల్, శ్యామ ప్రసాద్,ఉపాధ్యాని ఉపాధ్యాయ లు పాల్గన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 18 - 04 - 2025

## ప్రతీ పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాల లో చదివించాలి



**శాలిగౌరారం ఏప్రిల్ 17 :** గ్రామాల్లోని ప్రతీ పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని శాలిగౌరారం జడ్పి స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట మల్లయ్య కోరారు. ముందస్తు బడిబాట కార్యక్రమం లో భాగంగా శాలిగౌరారం మండలం లోని అంబారిపేట గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల లోనే విద్యార్థులకు అన్ని సౌకర్యాల తో పాటు నాణ్యమైన విద్య భోదించడం వల్ల సామజిక స్పృహ కల్గుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం, ఆటలు, పాటలు, వ్యాయామం ఉంటాయని హెచ్ ఎం కోట మల్లయ్య విద్యార్థుల తల్లీ దండ్రులకు అవగాహనా కలిపించారు. ఇంటింటా తిరిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులును చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు నిర్మల, సుజాత, అశోక్ కుమార్, శోభా, వెంకటయ్య, ఫజల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పాములపర్తి లక్ష్మీనారాయణ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 17 :** టి యు డబ్ల్యూ జె ( ఐజేయు) భువనగిరి పట్టణ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా పాములపర్తి లక్ష్మీనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం భువనగిరి పట్టణంలో సమావేశం జరిగింది. సందర్భంగా పట్టణ కమిటీని అనుకున్నారు.

## ఆధ్యాత్మిక వేత్త వంగపల్లి అంజయ్య స్వామికి ఘన సన్మానం



**తెలంగాణ సేన న్యూస్:** సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండల కేంద్రంలో గురువారం సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కాసం నవీన్,ఆధ్వర్యంలో కుకునూరుపల్లి రామాలయ భక్త బృందం తరపున యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం లోని కాచారం కైలాసపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ అర్చకులు రేణుకాంబ ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామిని సన్మానించారు అనంతరం నవీన్ కుమార్ మాట్లాడుతూ కాచారం అంజయ్య స్వామి నిరంతరం దైవ సేవలో నిమగ్నమై అమ్మవారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అమ్మవారి దగ్గర వారి బాధలు తీరుస్తూ ప్రత్యేక పూజలు చేస్తూ అందరికీ మంచి జరగాలని దృఢ సంకల్పంతో అమ్మవారి సేవలో నిమగ్నమై ఉంటూ ప్రజలలో మమేకమై ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,ప్రతి మంగళవారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వద్ద భక్తులకు మహా అన్న ప్రసాదం అందజేస్తూ, ప్రజలను భక్తి మార్గం వైపు వెళ్లే విధంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల రాజు, కొమరవెల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్‌లో బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

**చలో వరంగల్ బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపు**



**తెలంగాణ సేన న్యూస్:ముధోల్ :** ఏప్రిల్ 17: ముధోల్ మండల కేంద్రంలో భారత రాష్ట్రీయ సమితి ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ నెల 27న వరంగల్‌లో జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా "చలో వరంగల్" బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను కూడా ఆవిష్కరించారు. సమావేశంలో ముధోల్ తాలూకా బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యురాలు పడగంటి రమాదేవి మాట్లాడుతూ, "ప్రతి గ్రామం నుండి భారీ సంఖ్యలో ప్రజలు వరంగల్ సభకు తరలివచ్చి పార్టీ బలోపేతానికి తోడ్పడాలి" అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండారి గంగాధర్, కండేల అశోక్, శంకర్, పద్మల్లా గంగారెడ్డి, విఠల్ కాంబ్లే, హంగుర్గా గంగాధర్, కొంద్రు భూమరెడ్డి, విజయ్, గణపతి, బాబాసాహెబ్, ముత్యం, ప్రకాష్, రమాకాంత్, గణేష్, ఎస్కే బాబు, అంజయ్య, అశోక్ గణపతి తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చకచకా కొనసాగుతున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు



**హన్మకొండ తెలంగాణ సేన :** ఈ నెల 27 న వరంగల్ హన్మకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్ ఎర్రబెల్లి దయాకర్ రావు , ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాజీ కార్పొరేషన్ చైర్మన్లు కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, గ్యాదరి బాలమల్లు నాగుర్ల వేంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్ రెడ్డి, ఇతర బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

## ఈ నెల 27 న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయుటకై నర్సంపేట పట్టణంలోనీ వాల్ రైటింగ్ చేపట్టిన పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు....



**నర్సంపేట తెలంగాణ సేన :** నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు , మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల్లో వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్, ప్రచారం ముమ్మరంగా నిర్వహించి పట్టణం నుండి అత్యధికంగా తరలిస్తాం. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, %దీ=ఖ% జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి రమేష్, మండల శ్రీనివాస్ ,పట్టణ కమిటి బాధ్యులు అప్పాల సుదర్శన్, రావుల సతీష్, రాయరాకుల సారంగపాణి, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాయిని వేణు చాంద్, ఉపాధ్యక్షులు పైసా ప్రవీణ్, ప్రచార కార్యదర్శి బీరం అనంత రెడ్డి, నల్ల రవీందర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి

**సూపర్వైజర్ జ్యోతి**



**శాలిగౌరారం, తెలంగాణ సేన :** శాలిగౌరారం మండలం ఊటుకూరు గ్రామంలోని పోషణ పక్వాడ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఎం జ్యోతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సిహెచ్ .అంజమ్మ వై సునీత తదితరులు ఉన్నారు.

## అబాకస్‌లో రబింద్ర విద్యార్థుల ప్రతిభ వెలిగింది



**ముధోల్: ఏప్రిల్ 17: తెలంగాణసేన న్యూస్ :** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రమైన రబింద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు అబాకస్ పోటీల్లో అద్భుత ప్రతిభను కనబరిచారు. విశ్వం ఎడ్యూటేక్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అబాకస్ పోటీలో మొత్తం 24 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 12 మంది గోల్డ్ మెడల్స్, 12 మంది సిల్వర్ మెడల్స్ సాధించడం గర్వకారణమని పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఘనతా సభలో ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులు అబాకస్‌లో అత్యుత్తమంగా రాణించడం మా పాఠశాల స్థాయి ఏ విధంగా పెరిగిందో చూపిస్తుంది. సర్వాంగ అభివృద్ధి దిశగా విద్యార్థులను తీర్చిదిద్దడమే మా లక్ష్యము" అన్నారు. విజేతలకు మెడల్స్ మరియు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు, విశ్వం ఎడ్యూటేక్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్21నధర్మయుద్ధ ప్రజా ప్రదర్శన ర్యాలీ విజయవంతం చేయాలి



**నర్సంపేట తెలంగాణ సేన :** దళితరత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ మాదిగ %మీగ్రా%పార్టీజాతీయ ప్రతినిధి %ణదీణూ%ప్రజా దండోరాజాతీయంవ్యవస్థా వక అధ్యక్షుడుగుడ్ గుడిసె వాసులకు పిలుపు 17/4/2025 గురువారంరోజున నర్సంపేట టౌన్ పాత ఎంఆర్ఓ ఆఫీస్ ఆవరణలో నేటికీ 24వ రోజు కు చేరిన రిలే నిరాహార దీక్షలు దీక్షలకు సభాధ్యక్షులుగా తడుగులవిజయ్ మాదిగ ఎంఎస్పి పార్టీ రాష్ట్ర నాయకులు వ్యవహరించగా. ముఖ్య అతిథులుగా దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జాతీయ ప్రతినిధి అధ్యక్షుడు 24వరోజుకుచేరినరిలే నిరాహార దీక్షలు ప్రారంభించి దీక్షలు ఉద్దేశించి మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలు సుదీర్ఘ భూ పోరాటం గుడిసెల ప్రజల పక్షాన ఉద్యమం కొనసాగుతుంది. నర్సంపేటపట్టణంలవరంగల్ రోడ్లోని813 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో నిలువ నీడలేనినర్సంపేట నియోజకవర్గంలోని. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల నిరుపేదలు గూడు లేని వారికి గూడు కోసం 813 సర్వే నెంబర్ల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసినారు. వారి పక్షాన ఎంఎస్పీపార్టీ డి పి టి పి ఎస్ ఉద్యమం చేస్తుంది.. నాలుగు సంవత్సరాలుగా గుడిసెల కోసం భూ పోరాట ఉద్యమం ప్రయాణంలో. అడ్డంకులు అవరోధాలు కష్టాలు, నష్టాలు నిందలు ఎన్ని ఎదురైనా వాటన్నిటిని తట్టుకొనిగుడిసెలహక్కులే మానవ హక్కులను నిల్వనీడలేనిప్రజలకోసం గుడిసెల పోరాటం పేదల అంబేద్కర్ నగరంలోని గరీబ్ బ స్తీ కోసం హక్కుల కోసం రిలే నిరాహార దీక్షలు లికొనసాగుతున్నాయి. అంబేద్కర్నగర్గరీబబస్తికి కరెంట్ ఇంటి నెంబర్లు రోడ్లు నీళ్లు సౌకర్యం కల్పించారు గుడిసెలు వేసుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలివారికిపట్టాలి అనే డిమాండ్స్ తో నర్సంపేటపాతఎంఆర్ఓ లిఆఫీస్ ఆవరణలో 24 రోజులు రిలే నిరాహార దీక్ష కొనసాగించడం జరుగుతుంది. గుడిసెవాసులహక్కులే మానవ హక్కులను గుర్తించి హక్కులు కల్పించాలి. ఏప్రిల్ 21నధర్మ యుద్ధ ప్రజాప్రదర్శనర్యాలీ విజయవంతం చేయాలని దీక్షలో కూర్చున్న ఉద్యమ ప్రతినిధులు పాలు చారి లావణ్య ఆరోగ్యం లిసదన్న. రత్నం. సుధాకర బిక్షపతి. యాకోబు. చారి గుంపుల మాలతి లత ప్రమీల లలిత విజయ సారమ్మాలభాగ్యమ్మ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలి

**న్యాయవాది కిషోర్ పై దాడి పట్ల గుట్ట కోర్టు విధులు బహిష్కరణ.**




**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 17 :** రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని, యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, శ్రీహరి డిమాండ్ చేశారు. సూర్యాపేట కోర్టు లో ప్రాక్టీస్ చేస్తున్న ఎం. కిషోర్ పై దాడికి నిరసనగా గురువారం యాదగిరిగుట్ట కోర్టు విధులను బహిష్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ, రోజు రోజుకు న్యాయవాదుల పై దాడులు, అత్యాయత్నాలు జరగకుండా ప్రభుత్వం చట్టం తీసుకురావాలని కోరారు. న్యాయవాది కిషోర్ పై దాడి చేసిన హంతకులను వెంటనే శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమ రాజు ,న్యాయవాదులు పెంట రమేష్, కార్యదర్శి ఐరేణి కృష్ణ , కోశాధికారి దండబోయిన , గణేష్ యాదవ్, స్పోర్ట్స్ , కల్చరల్ బి.రేణుక, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శారసి సంతోష ,శారసి ఆరుణ ,బొందుగుల నవిత తదితరులు,పాల్గొన్నారు.

## ఆలేరులో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఏప్రిల్ 18 గుడ్ ఫ్రైడే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు**

**అఖిల క్రైస్తవ పరిరక్షణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ ఒగ్గు కిష్టఫర్**



**భువనగిరి ప్రతినిధి , తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 17 :** ఏప్రిల్ 19 శనివారం రోజున ఆలేరు లో ,రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అఖిల క్రైస్తవ పరిరక్షణ సేవా సమితి ఫౌండర్, చైర్మన్ ఒగ్గు కిష్టప్ప పిలుపునిచ్చారు. నేడు గుడ్ ఫ్రైడే సందర్భంగా యావత్ క్రైస్తవ సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ అఖిల క్రైస్తవ పరిరక్షణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ ఒగ్గు కిష్టఫర్ తెలిపారు. సమస్త క్రైస్తవ సమాజం ,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని క్రైస్తవు అందరికీ సందర్భంగా కోరారు.

# సోషల్ లైఫ్‌లో డాక్టరేట్



ఏంటి? ఇంతలా భయపెట్టేస్తున్నారు!!' అని సందేహించొద్దు. ఇవే కాదు.. ఎంతో క్లిష్టమైన సమస్యలు సోషల్ లైఫ్‌లో చాలామందికి ఎదురవుతున్నాయి. తెలిసీ, తెలియక చేసిన చిన్నచిన్న తప్పిదాలు.. ఎన్నో సమస్యల్ని మోసుకొస్తున్నాయి. అందుకే%ూ% సోషల్ మీడియాలో ఠీవిగా, స్మార్ట్‌గా ముందుకు సాగాలంటే? ఇవిగో ఈ చిట్కాల్ని ఫాలో అయిపోండి. అప్పుడు మీరు సోషల్ లైఫ్‌లో డాక్టరేట్ సాధించినట్టే!ఆన్‌లైన్ ఎఫైర్స్‌ని మేనేజ్ చేయడానికి కొన్ని పరిధుల్ని నిర్ణయించుకోవాలి. ఎన్ని సమస్యలు వచ్చినా.. అయినవారితో పంచుకోవాలే తప్ప ఆన్‌లైన్ పరిచయస్తులతో షేర్ చేయొద్దు. రియల్ లైఫ్‌లో ఫ్రెండ్ చెప్పే హాయ్.. వర్చువల్‌గా వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్ ఒకటి కాదని గుర్తుంచుకోండి.

### ట్రోల్స్ పొంచి ఉన్నాయ్..

రియల్ కాదుగా.. వర్చువల్ లైఫే కదా అని ఏది కనిపిస్తే దానికి వెంటనే స్పందించొద్దు. వెనకా ముందు ఆలోచించాలి. కనిపించిన కంటెంట్‌కి సంబంధించిన పూర్వాపరాల్ని పరిశీలించాలి. ఒకవేళ ఏదైనా సున్నితమైన అంశంగా అనిపిస్తే.. అంతే సెన్సిటివ్‌గా స్పందించాలి. సోషల్ మీడియాలో అభిప్రాయాల్ని చెప్పడం ఓ ఆర్ట్‌గా భావించాలి. అంతేకాదు.. ఎవరైనా ఏదైనా పోస్ట్ పెడితే దానిపై స్పందించడం వరకూ ఒకేగానీ.. చర్చ జరపడం మానుకోవాలి. నలుగురూ నాలుగు రకాలుగా మాట్లాడేందుకు మీరు ఊతంగా మారొద్దు.సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కంటెంట్‌ని వ్యక్తిగతంగా స్వీకరించడం మానుకోవాలి. అప్పుడే నెగెటివ్ ఆలోచనలు రాకుండా ఉంటాయి. కంటెంట్ ఏదైనా మంచి తీసుకుని చెడును పక్కకు పెట్టాలి. నోరు జారితే ఎలా వెనక్కి తీసుకోలేమో.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కంటెంట్ కూడా అంతే! ఒక్కసారి పోస్ట్ చేశాక.. మన చేయి దాటి వెళ్లిపోతుంది. అందుకే రాసే భాషపైనే కాదు.. ఫొటోలు.. వీడియోలనూ నిశితంగా పరిశీలించి పోస్ట్ చేయండి. అప్పుడే మీరు ట్రోలర్స్ బారిన పడకుండా ఉంటారు.

డ్యూయల్ సిమ్ ఫోన్లే కాదు.. డబుల్.. ట్రిబుల్ సోషల్ మీడియా అకౌంట్‌లు.. వాడేస్తున్నారు. టైమ్ దొరికితే చాలు%ూ% స్వైప్ చేస్తూనే ఉంటారు.. లైక్‌లు కొడుతూనే ఉంటారు.. కామెంట్‌ల కంపోజింగ్ చూస్తే కళ్లు తిరగాల్సిందే.. అట్లుంటది మనోళ్ల సోషల్ మీడియా వాడకం. కానీ, ఎప్పుడో.. ఎక్కడినుంచో.. సింపుల్‌గా '%ఎఱ%..' అంటూ ఓ మెసేజ్ వస్తుంది. దానికి మీరు రిట్కప్లై ఇస్తారు. అది మొదలు.. వర్చువల్ వరల్డ్‌లో ఓ యూటర్న్ వస్తుంది. అక్కడ ఆగిపోకుండా.. ముందుకు వెళ్లారంటే ఊహించని ట్విస్టులు ఎదురవుతాయి. వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయంటే..

**తెలియని వ్యక్తి నుంచి వచ్చిన సందేశాన్ని.. సందేహించకుండా, స్పందిస్తే%ూ**

**అప్పటి వరకూ కష్టపడి కూడబెట్టుకున్న సంపాదన హరించుకుపోవచ్చు.**

**సిన్సియర్‌గా నిలబెట్టుకున్న మీ క్యారెక్టర్‌పై మచ్చ పడొచ్చు.**

**రాత్రి పగలు చదివి తెచ్చుకున్న ఉద్యోగం ఊడిపోవచ్చు.**

**ప్రాణంగా ప్రేమించే భార్య మిమ్మల్ని వదిలిపెట్టొచ్చు.**

**బెస్ట్ ఫ్రెండ్ శత్రువుగా మారొచ్చు.**

### ఎక్కడ తగ్గాలో తెలియాలి

అభిప్రాయాల్ని పంచుకోవడానికే సోషల్ వీడియా వేదికల్ని ఎంచుకుంటాం. పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకుంటాం. ఈ క్రమంలో కొన్నిసార్లు అర్థవంతమైన చర్చలు జరగొచ్చు. ఇంకొన్ని సార్లు గాలివాటంగా మారొచ్చు. అలాంటి సందర్భాల్లో చర్చ నుంచి తెలివిగా పక్కకు జరగడం మంచిది. మన వ్యూ పాయింట్స్‌ని బలం చెప్పాలి. మరో విషయం ఏంటంటే.. ఏదైనా అంశంపై అందరూ రెస్పాండ్ అవుతున్నారని

# ప్రాథమిక హక్కులు కల్పించింది రాజ్యాంగం

**బానోతు రూప్ సింగ్ , కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్.**



**కొత్తగూడ తెలంగాణ సేన :** ములుగు అసెంబ్లీ, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లోని దొరవారి వేంపల్లి, చెరువు ముందు తండా.

వేలుబెల్లి లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు.. ములుగు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ వారి సూచనల మేరకు వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వారి నేతృత్వంలో జై బాపు, జై భీమ్ ,జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బానోత్ రూప్సింగ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం చాలా గొప్పది. ప్రజల అభ్యున్నతి మేరకే రాజ్యాంగాన్ని పొందుపరిచారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారు ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత వారి సేవలను గుర్తించి ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రదానం చేశారు . ప్రతి ఒక్కరూ హింసను వీడి శాంతి సిద్ధాంతాలను కాపాడుకునేందుకే ఏఐసీసీ ఉద్యమ కార్యచరణ రూపొందించింది మన రాజ్యాంగంలో ఆర్టికల్స్ 448, షెడ్యూలు 12. ప్రాథమిక హక్కులు 07 కల్పించారు రాజ్యాంగంలోని ఏడు రకాల ప్రాథమిక హక్కులు 1, సమానత్వ హక్కు ప్రకరణలు (14 ,18 ,)2, వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర హక్కు.ప్రకరణలు ( 19 ,22)3, పీడనాన్ని నిరోధించే హక్కు. పకరణలు ( 23,24)4, మత స్వాతంత్ర హక్కు. ప్రకరణలు ( 25,28 )5, సాంస్కృతిక విద్యా హక్కులు ప్రకరణలు ( 29,30 ) 6, ఆస్తి హక్కు. ప్రకరణ ( 31 ) 7, రాజ్యాంగ పరిహార హక్కు. ప్రకరణ ( 32 )ˇల హక్కులను రాజ్యాంగం ద్వారా కల్పించారు భారత రాజ్యాంగం రిజర్వేషన్ కల్పించారు.నేడు బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కాలని కులాల మతాల పేరుతో గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు చిచ్చులు పెట్టి రాజ్యాంగాన్ని ముక్కలు చేయాలని చూస్తుంది భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత దేశ ప్రతి పౌరునికి ఉంది అన్ని కలబోసిన ప్రతి పౌరునికి అన్ని రకాల హక్కులు రిజర్వేషన్లు కల్పించింది భారత రాజ్యాంగం అందుకనే జై జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టాం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామాల వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు ంపాల్గొని విజయవంతం చేయగలరని కోరారు పలు గ్రామాల్లో పాదయాత్ర చేపట్టి ఇంటింటికి రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్. మాజీ ఎక్స్ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య.బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్.కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్ . వేలుబెల్లి ఎక్స్ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి సురేందర్ .కొత్తగూడ కాంగ్రెస్ బ్లాక్ కార్యదర్శి కాయితోజు ఉపేంద్ర చారి.కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు వెలుదండి వేణు. జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్. రాజు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీ కంట్రోల్‌లోనే ఉన్నారా?



ఈ స్మార్ట్ యుగంలో మీరు మీ కంట్రోల్‌లో ఉన్నారని భావిస్తున్నారా! మీరు భ్రమల్లో పరిభ్రమిస్తున్నట్టే!! డిజిటల్ దునియాలో ట్రెండింగ్ ఐటమ్ ఏంటో తెలుసా? మీరే!! కృత్రిమ మేధ వికృత క్రీడలో మీరో సేల్డ్ ప్రొడక్ట్! ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఉంది. మిమ్మల్ని అమ్మేసిన విషయం మీక్కూడా తెలియదు! ఇటీవల విడుదలైన సినిమా ఈ విషయాన్ని క్లియర్‌గా చూపించింది. క్షణాల్లో మన పనులు చక్కబెడుతున్న ఏఐ మిమ్మల్ని రింగ్ మాస్టార్‌లా ఆడిస్తుందన్నది నిజం. కావాలంటే చెక్ చేసుకోండి.. గూగుల్ మీ ఆసక్తులకు తగ్గ వస్తువులకు సంబంధించిన నోటిఫికేషన్లు పంపిస్తుంది కదా! ఎప్పుడో ఏడాది కిందట దిగిన ఫొటోలు.. మళ్లీ రీక్యాప్ చేస్తుంది కదా! ఈ ఉదాహరణలు చాలు అరచేతిలో ఒదిగిపోయిన ఫోన్‌లో మీ జీవితమంతా ఇమిడిపోయిందని చెప్పడానికి. 'గోడలకు చెవులుంటాయ్' పాత సామెత! కానీ, ఇప్పుడు జేబులో ఉన్న ఫోనో.. ఒడిలో ఉన్న ల్యాపీనో వింటుందేమోనని సందేహించాల్సిందే! మైక్రోఫోన్, బిల్ట్‌ఇన్ కెమెరా.. ఈ రెండూ దేంట్లో ఉన్నా పరేషానే! ఇవి వాటంతట అవి మీ జీవితంలోకి ప్రవేశించవు. అవగాహనా రాహిత్యంతో మీరిచ్చే పర్మిషన్లు వాటిని యాక్టివేట్ చేస్తాయి. మనం పడుకున్నప్పుడు కూడా అవి మనల్ని గమనిస్తూ ఉంటాయి. మన మాటలు వింటుంటాయి. మన ఇన్‌బాక్స్‌లో మేసేజ్‌లను చదివేస్తాయి. మన టైమ్ బాగోకపోతే.. 'కంట్రోల్' సినిమాలో లాగా మనకు తెలియకుండానే మెసేజ్‌లకు రిట్కప్లెలు కూడా ఇచ్చేస్తుంటాయి.

మన కమాండ్‌తో పనిచేసే గ్యాడ్జెట్ కేవలం యంత్రం అనుకుంటే పొరపాటే! ఏదైనా యాప్ ఇన్‌స్టాల్ చేసినప్పుడు ఏం ఆలోచించకుండా పర్మిషన్స్ ఇచ్చేస్తుంటాం. విశేష అనుమతులు పొందిన ఏఐని ఆసరాగా చేసుకొని హ్యాకర్లు రకరకాల విన్యాసాలకు పాల్పడుతుంటారు. మీ ముఖాన్ని ఫేక్ చేయొచ్చు, మీ మాటల్ని వింటూ కరెక్ట్‌గా మిమిక్రీ చేయొచ్చు! ఈ రెండూ ఫేక్ చేయగలితే మీ పరిస్థితి 'కంట్రోల్' సినిమాలో కథానాయికలా మారిపోతుంది. దీనికి విరుగుడు డిజిటల్ డిటాక్షన్ మాత్రమే! స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని ఎంత తగ్గించుకుంటే మీరు అంత సేఫ్‌గా ఉన్నట్టు. యాప్‌లు ఇన్‌స్టాల్ చేసేటప్పుడు, వెబ్ సర్వీస్‌లు వినియోగించే ముందు టర్మ్స్ అండ్ కండీషన్స్ ఓపికగా చదవాలి! ఆ ఏం చదువుతాంలే అని ఓకే.. ఓకే.. అనుకుంటూ వెళ్లిపోతే, అసలుకే ఎసరొస్తుంది. సదరు యాప్‌లు, వెబ్ సర్వీస్‌లు బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతూ మిమ్మల్ని వాటి కంట్రోల్‌లోకి తీసుకుంటాయి. అలా జరగొద్దంటే.. ఒక యాప్ ఇన్‌స్టాల్ చేసే క్రమంలో 'ఓకే' అనేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కాదని సామాజిక మాధ్యమాల్లో దుమ్మురేపాలన్న ఆలోచన ధోరణిని తగ్గించుకోవాలి. ఏఐ విప్లవాత్మకంగా విస్తరిస్తున్న తరుణంలో ఫోన్‌ను ఎడాపెడా వాడేసే సంస్కృతిని తగ్గించుకోవాలి. డిజిటల్ అక్షరాస్యత తప్పనిసరి. సమస్య ఏదైనా కుటుంబసభ్యులతో పంచుకోవాలి. లేదంటే.. 'కంట్రోల్' సినిమాలోని కథానాయికలా వర్చువల్ వరల్డ్‌కు సరెండర్ అవ్వాల్సి వస్తుందని గుర్తుంచుకోండి.

# పర్యాటకులకు ఐఆర్‌సీటీసీ గుడ్‌న్యూస్..!




భారత్ గౌరవ్ రైలులో తొమ్మిదిరోజుల కార్తీకమాసం స్పెషల్ దివ్యదక్షిణ యాత్ర..!ఈ ఏడాది అక్టోబర్ 23వ తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభంకానున్నది. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పలు ఆలయాలను దర్శించుకోవాలని పలువురు భావిస్తుంటారు. ముఖ్యంగా శివాలయాలను దర్శించుకోవాలనుకుంటున్నారు. పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలనుకుటున్న వారికి ఐఆర్‌సీటీసీ టూరిజం ప్రత్యేక టూర్ ప్యాకేజీని ప్రకటించింది. దివ్యదక్షిణ యాత్ర విత్ జ్యోతిర్లంగ యాత్ర పేరుతో స్పెషల్ టూర్ ప్యాకేజీని తీసుకువచ్చింది. ఈ ప్యాకేజీలో ప్రయాణం నవంబర్ 6న ప్రారంభం కానున్నది. టూర్ ప్యాకేజీలో తొమ్మిదిరోజులు, ఎనిమిది రాత్రుల పాటు పర్యటన కొనసాగుతున్నది. ప్యాకేజీలో తిరువణ్ణామలైలోని అరుణాచలం, రామేశ్వరంలోని రామేశ్వరస్వామి, మధురైలో మీనాక్షి అమ్మవారు, కన్యాకుమారిలో రాక్ మెమోరియల్, కుమారి అమ్మన్ ఆలయం, త్రివేంద్రంలో అనంతపద్మనాభ స్వామి ఆలయం, తిరుచ్చిలో రంగనాథస్వామి, తంజావూరులోని బృహదీశ్వర ఆలయాలను సందర్శించేందుకు అవకాశం కల్పిస్తున్నది. ఈ టూర్ ప్యాకేజీలో పర్యటన హైదరాబాద్ నుంచి ప్రారంభమవుతుంది. భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మదిర, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగులో, కావలి, నెల్లూరు, గూడురు, రేణిగుంట స్టేషన్లలోనూ రైలు ఆగుతుంది. ఇక పర్యటన భారత్ గౌరవ్ టూరిజం రైలులో కొనసాగుతుంది.

### పర్యటన కొనసాగేదిలా..

కార్తీక మాసం ప్రత్యేక దివ్య దక్షిణ్ యాత్ర తొలిరోజు నవంబర్ 6న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి మొదలువుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు పర్యాణికులు భారత్ గౌరవ్ రైలులో మొదలవుతుంది. మధ్యాహ్నం ఒంటిగంటకు బోనగిరికి చేరుతుంది. రోజురోజు వేకువ జామున 1.20గంటలకు కావలి రైల్వేస్టేషన్‌కు రైలు వెళ్తుంది. ఉదయం 7.30 గంటలకు తిరువణ్ణామలై చేరుతుంది. ఆ తర్వాత హొటల్‌కు చేరుకొని దర్శనాలు పూర్తి చేసుకుంటారు. రాత్రి 10గంటలకు స్టేషన్‌కు చేరుకొని రామేశ్వరానికి ప్రయాణమవుతారు. మూడోరోజు ఉదయం 6.30 గంటలకు కుడాల్‌నగర్ స్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గం ద్వారా రామేశ్వరం చేరుకుంటారు. రామేశ్వర స్వామి దర్శనంతో పాటు ఇతర పర్యాటక ప్రాంతాలకు వీక్షించేందుకు వెళ్తారు. రాత్రి రామేశ్వరంలోనే బస ఉంటుంది. నాలుగో బస్సు ద్వారా మధురైకి బయలుదేరుతారు. అక్కడ మీనాక్షి అమ్మవారి ఆలయంలో దర్శనాలు చేసుకుంటారు. సాయంత్రం వరకు షాపింగ్ చేసుకోవచ్చు. రాత్రి 11.30గంటలకు కన్యాకుమారికి వెళ్లేందుకు కుడాల్‌నగర్ రైల్వేస్టేషన్‌కు వెళ్తారు. ఐదోరోజు కన్యాకుమారి చేరుకొని హొటల్‌కు వెళ్తారు. ఆ తర్వాత రాక్ మెమోరియల్, గాంధీ మండపం, సన్‌సెట్ పాయింట్‌ని సందర్శిస్తారు. రాత్రికి కన్యాకుమారిలోనే బస ఉంటుంది. ఆరో రోజు కన్యాకుమారి నుంచి కొచ్చెల్లి చేరుకొని త్రివేంద్రం చేరుకొని అనంత పద్మనాభ స్వామి దర్శనానికి వెళ్తారు. ఆ తర్వాత కొచ్చెల్లికి చేరుకొని తిరుచిరాపల్లికి వెళ్తారు. ఏడో రోజు శ్రీరంగం చేరుకొని ఆలయానికి వెళ్తారు. లంచ్ చేసుకొని 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న తంజావూరుకి వెళ్తారు. అక్కడ బృహదీశ్వర ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత తిరుగు ప్రయాణమవుతారు. ఎనిమిదో రోజు ఉదయం 8 గంటలకు రేణికుంట చేరుతారు. తొమ్మిదో రోజు వేకువ జామున 2.30గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకోవడంతో పర్యటన ముగుస్తుంది.

### మూడు కేటగిరిలు.. ప్యాకేజీ ధరలు ఇవే..

ఈ కార్తీక మాసం స్పెషల్ టూర్ ప్యాకేజీని మూడు కేటగిరిల్లో ఐఆర్‌సీటీసీ అందిస్తున్నది. స్లీపర్, థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కేటగిరిలో అందుబాటులో ఉన్నాయి. స్లీపర్ కేటగిరికి రూ.14,250, థర్డ్ ఏసీకి రూ.21,900, సెకండ్ ఏసీకి రూ.28,450 చెల్లించాల్సి ఉంటుంది. ప్యాకేజీలో రైలు టికెట్, హొటల్‌లో బస, బస్సు సౌకర్యం ఉంటుంది. అలాగే మార్నింగ్ టీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ కవర్ అవుతాయి. ఇక పర్యాటకులందరికీ ఇన్సురెన్స్ ఉంటుంది. స్లీపర్ కేటగిరిలోని పర్యాటకులకు నాన్ ఏసీ గదుల్లో వసతి ఉంటుంది. అలాగే, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం ఉంటుంది. థర్డ్ ఏసీలోని వారికి ఏసీ గదుల్లో వసతి, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం కల్పిస్తారు. కంఫర్ట్ కేటగిరిలోని అందరికీ ఏసీ గదుల్లో వసతి, ఏసీ వాహనంలో ప్రయాణం కల్పిస్తారు. ప్యాకేజీలో బుక్ చేసుకునేందుకు %ఐతీఖ్షీశీబతీఐం.ఎ.ఇశీఎ% వెబ్‌సైట్‌లో సంప్రదించాలని ఐఆర్‌సీటీసీ కోరింది. లేకపోతే సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలోని రైల్వేస్టేషన్లలోని కార్యాలయాల్లో సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది.

# ఇమ్యూనిటీ పవర్‌ను ఇలా పెంచుకోండి
# ఇంట్లోనే చ్యవన్ ప్రాశ్‌ను ఇలా తయారు చేయండి



చిన్నతనంలో చాలా మంది చ్యవన్‌ప్రాశ్ లేహ్యాన్ని తినే ఉంటారు. ఈ రోజుల్లో చాలా మంది దీన్ని తినడం లేదు కానీ ఇమ్యూనిటీని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల కంపెనీలకు చెందిన చ్యవన్ ప్రాశ్‌లు అందుబాటులో ఉన్నాయి. అయితే మార్కెట్‌లో ఉన్న చ్యవన్ ప్రాశ్‌లు వద్దనుకుంటే మీరు ఇంట్లోనే సులభంగా దీన్ని తయారు చేసుకోవచ్చు. ఇందులో అనేక రకాల ఆయుర్వేద మూలికలు కలుస్తాయి. దీన్ని రోజూ తింటే శరీర రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు అనేక లాభాలు కలుగుతాయి. ఇక చ్యవన్ ప్రాశ్ లేహ్యాన్ని ఎలా తయారు చేయాలి, దీని తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం ఇదే..

అనేక రకల ఆయుర్వేద మూలికలను వేసి తయారు చేసే చ్యవన్ ప్రాశ్ అనేక బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. చ్యవన్ అంటే ఒక ముని పేరు. ప్రాశ్ అంటే ప్రత్యేకమైన ఆహారం అని అర్థం. చ్యవన్ అనే ముని దీన్ని తయారు చేసినందున దీనికి చ్యవన్ ప్రాశ్ అనే పేరు వచ్చింది. చ్యవన్ ప్రాశ్‌ను చలికాలంలో కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు చ్యవన్ ప్రాశ్‌ను ఎవరైనా సరే తినవచ్చు. చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడమే. దీంతో శరీర సహజసిద్ధమైన శక్తి ఉత్తేజితం అవుతుంది. శరీరం ఎర్ర రక్త, తెల్ల రక్త కణాలను మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసుకుంటుంది. అలాగే చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే శ్లేష్మం పోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక చలికాలంలో చ్యవన్ ప్రాశ్‌ను తప్పనిసరిగా తినాల్సి ఉంటుంది.

కావల్సిన పదార్థాలు..

చ్యవన్ ప్రాశ్ లేహ్యం తయారీకి గాను కంపెనీలు పొటాషియం సార్బేట్‌ను ఉపయోగిస్తాయి. ఇది ఒక ప్రిజర్వేటివ్. కానీ మనం ఇంట్లో తయారు చేసే చ్యవన్‌ప్రాశ్‌కు ఇది అవసరం లేదు. మనకు కావల్సినప్పుడు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసుకుని వాడవచ్చు. చ్యవన్ ప్రాశ్ తయారీకి గాను తురమిన బెల్లం వాడాల్సి ఉంటుంది. అలాగే తేనె, ఇతర ఆయుర్వేద మూలికలు కూడా ఇందుకు అవసరం అవుతాయి. చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసేందుకు ఉసిరికాయలు 750 గ్రాములు, చక్కెర 750 గ్రాములు, తేనె 85 గ్రాములు, వెన్న పావు కిలో, నువ్వుల నూనె 75 ఎంఎల్, యాలకులు 25 గ్రాములు, త్రిఫల చూర్ణం 12 గ్రాములు, గుడుచి సత్వ 12 గ్రాములు, వంశలోచన్ 12 గ్రాములు, చందనం 10 గ్రాములు, పిప్పళ్లు 10 గ్రాములు, అల్లం (పొడి) 10 గ్రాములు, దశమూలం 5 గ్రాములు, బిర్యానీ ఆకులు 5 గ్రాములు, జాజికాయ 5 గ్రాములు, లవంగాలు 5 గ్రాములు, చైనీస్ దాల్చిన చెక్క 5 గ్రాములు, మిరియాలు 5 గ్రాములు, ప్రవాల భస్మం 2.5 గ్రాములు, మృగశృగ భస్మం 2.5 గ్రాములు, నాగకేసరం 2.5 గ్రాములు కావల్సి ఉంటుంది.

ఎలా తయారు చేయాలి..?

అన్ని పదార్థాలకు చెందిన పొడులను కలిపి ఒక గాజు పాత్రలో వేసి పక్కన పెట్టాలి. ఉసిరికాయలను బాగా కడిగి పొడిగా అయ్యే వరకు ఉంచాలి. ఉసిరికాయల్లోంచి గింజలను తీసేయాలి. ఉసిరికాయలను కుక్కర్‌లో వేసి 2 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. తరువాత వాటిని పేస్ట్‌లా చేసి పక్కన పెట్టాలి. అనంతరం నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో వెన్న, నూనె, చక్కెర వేయాలి. అందులో ముందు సిద్ధం చేసుకున్న ఉసిరికాయ పేస్ట్‌ను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్‌ను చిన్న మంటపై పెట్టి ఉడికించాలి. దీంతో అందులో ఉన్న తేమ అంతా బయటకు పోతుంది. తరువాత ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న పొడులను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమం బాగా చల్లగా అయ్యే వరకు ఉంచాలి. అనంతరం ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని పొడిగా ఉండే గ్లాస్ బాటిల్‌లోకి తీసుకోవాలి. దీంతో చ్యవన్ ప్రాశ్ రెడీ అయినట్లే. దీన్ని మీరు కావల్సినప్పుడు తినవచ్చు. పెద్దలు దీన్ని రోజుకు ఒక టీస్పూన్ తినవచ్చు. పిల్లలకు అర టీస్పూన్ నుంచి పావు టీస్పూన్ సరిపోతుంది. ఎక్కువగా తింటే వేడి చేస్తుంది. ఇక చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది కనుక దీన్ని కేవలం చలికాలంలోనే తినాలి. ఎండాకాలంలో తినకూడదు. ఇలా ఇంట్లోనే మీరు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసి వాడవచ్చు.

# ఊగిసలాటలో మార్కెట్లు




దేశీయ స్టాక్ మార్కెట్లలో లాభనష్టాల దోబూచులాటలు కొనసాగుతున్నాయి. గతకొద్ది రోజులుగా పడుతూలేస్తూ పయనిస్తున్న సూచీలు.. గడిచిన వారం కూడా అదేదారిలో నడిచాయి. మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాడారు. అయినప్పటికీ ఆఖర్లో పెట్టుబడులకే పెద్దపీట వేశారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్‌ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 685.68 పాయింట్లు లేదా 0.86 శాతం బలపడి 79,802.79 వద్ద ఆగింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) సూచీ నిఫ్టీ 223.85 పాయింట్లు లేదా 0.93 శాతం పుంజుకొని 24,131.10 దగ్గర స్థిరపడింది. ఈ వారం విషయానికొస్తే.. రష్యా-ఉక్రెయిన్ ఉద్రిక్తతలు, గౌతమ్ అదానీ లంచం కేసు, విదేశీ మదుపరుల పెట్టుబడులు ప్రధానంగా ట్రేడింగ్‌ను ప్రభావితం చేయవచ్చు. అయితే ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో దేశ జీడీపీ గణాంకాలు నెమ్మదించడంపై మార్కెట్ రియాక్షన్ కీలకం కానున్నది. అంతేగాక నవంబర్ నెల వాహన విక్రయాలు ఆటో షేర్లపై ప్రభావం చూపవచ్చు. అలాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు కూడా ముఖ్యమే. అమెరికాలో పెరిగిన ద్రవ్యోల్బణం, ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లపై ఊహాగానాలనూ తోసిపారేయలేమన్న అంచనాలున్నాయి. దీంతో ఒడిదొడుకులు ఈ వారం కూడా తప్పవనే అనిపిస్తున్నది. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,500-24,700 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# కొలెస్ట్రాల్‌ను కడిగేసినట్లు క్లీన్ చేసుకోవచ్చు



రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువగా ఉంటే గుండెకు ఎంతో కీడు చేస్తాయి. మనం తినే ఆహారాల వల్లే చాలా వరకు రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ పేరుకుపోతుంటాయి. ముఖ్యంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్స్, శాచురేటెడ్ కొవ్వులను అధికంగా తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ పేరుకుపోయి దాంతో గుండె జబ్బులు వస్తాయి. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ బారిన పడతారు. అలాగే ఫైబర్ తక్కువగా తిన్నా కూడా కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి. అయితే కొన్ని రకాల ఆహారాలను రోజువారి దినచర్యలో భాగంగా తీసుకుంటే అధిక కొలెస్ట్రాల్ సమస్య నుంచి బయట పడవచ్చు. పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల అవి గుండెకు ఎంతో మేలు చేస్తాయి. దీంతోపాటు ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

### వెల్లుల్లి

మనం ఆహారంలో భాగంగా వెల్లుల్లిని అప్పుడప్పుడు తింటుంటాం. అయితే శరీరంలోని కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్ లెవల్స్‌ను తగ్గించడంలో వెల్లుల్లి ఎంతగానో ఉపయోగపడుతుంది. వెల్లుల్లిని రోజూ ఉదయం పరగడుపునే 2 రెబ్బలను తింటుంటే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం వెల్లుల్లి మన శరీరంలో ఎల్‌డీఎల్ అంటే చెడు కొలెస్ట్రాల్‌ను, ట్రై గ్లిజరైడ్స్‌ను తగ్గించగలదు. కనుక దీన్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఆయుర్వేద ప్రకారం వెల్లుల్లి మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. కనుక రోజూ పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినడం అలవాటు చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

### అల్లం

మనం తరచూ అల్లాన్ని కూడా వంటల్లో ఉపయోగిస్తుంటాం. దీన్ని పలు రకాల కూరలు, సూప్స్‌తోపాటు టీలోనూ వేస్తుంటాం. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అల్లం గుండె సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం అల్లం శరీరంలోని ఎల్‌డీఎల్‌ను తగ్గిస్తుంది. ఓవరాల్‌గా లిపిడ్ ప్రొఫైల్స్‌ను మెరుగు పరుస్తుంది. కరెంట్ ఫార్మాసూటికల్ డిజైన్ అనే జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం రోజూ అల్లాన్ని ఏదో ఒక విధంగా తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

### పసుపు..

పసుపును కూడా మనం వంటల్లో ఉపయోగిస్తుంటాం. ఇది కూడా కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించగలదు. పసుపులో ఉండే కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం మనకు ఎంతో మేలు చేస్తుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల పసుపును తింటే గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. రోజూ రాత్రి పాలలో పసుపు కలుపుకుని తాగితే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్‌ను కరిగించడంలో మెంతులు కూడా ఎంతో పనిచేస్తాయి. మెంతులను రాత్రి నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే మేలు జరుగుతుంది. అదేవిధంగా దాల్చినచెక్క నీళ్లను తాగుతున్నా కూడా కొలెస్ట్రాల్ లెవల్స్ ను తగ్గించుకోవచ్చు. దీంతో గుండె సైతం ఆరోగ్యంగా ఉంటుంది.

## నీలి రంగు అరటి పండ్లు నిజమేనా..? ఇవి అసలు ఉన్నాయా..? ఎలాంటి లాభాలను అందిస్తాయి..?





సోషల్ మీడియాలో వస్తున్న ఫొటోలు లేదా వీడియోల్లో అసలు నిజం ఎంత ఉంది.. అన్న విషయం ఎవరికీ తెలియడం లేదు. చాలా మంది ఫేక్ ఫొటోలు, వీడియోలను కూడా నిజమే అని నమ్మి బోల్తా పడుతున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు సైతం ఫేక్ ఫొటోలు, వీడియోలు, అసలు వాటికి తేడా గుర్తించలేకపోతున్నాయి. అయితే అలా ఈ మధ్య కాలంలో వైరల్ అయిన చాలా ఫొటోల్లో నీలి రంగు అరటి పండ్ల ఫొటో కూడా ఒకటి. ఈ అరటి పండ్లను బ్లూ జావా అరటి పండ్లని అంటారని, ఈ రంగులో ఉన్న పండ్లను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని చాలా మంది సోషల్ మీడియాలో నీలి రంగులో ఉన్న అరటి పండ్ల ఫొటోలను షేర్ చేస్తున్నారు. అయితే ఫ్యాక్ట్ చెక్ సంస్థలు చెబుతున్న ప్రకారం ఆ ఫొటోలు నిజమైనవి కావని, అవి మార్ఫింగ్ చేయబడ్డాయని తేలింది.

### సోషల్ మీడియా ఫొటోలు అసలువి కావు..

నీలి రంగు అరటి పండ్లు ఉన్నాయి. కానీ అవి మరీ అంత నీలి రంగులో ఉండవు. ఆకుపచ్చ రంగుపై కాస్త నీలి రంగు కోటింగ్ వేస్తే ఎలా ఉంటుందో ఆ పండ్లు అలా ఉంటాయి. ఇక ఆ పండ్లు పండే కొద్దీ మీద తొక్క పసుపు రంగులోకి మారుతుంది. సాధారణ అరటి పండ్లలాగే ఆ తొక్క కూడా పసుపు రంగులో ఉంటుంది. కానీ లోపల గుజ్జు మాత్రం ఐస్ క్రీమ్‌లా చాలా మెత్తగా మారుతుంది. దీంతో బ్లూ జావా అరటి పండ్లనే ఐస్ క్రీమ్ అరటి పండ్లు అని కూడా పిలుస్తారు. సాధారణ అరటి పండ్లతో పోలిస్తే వీటి గుజ్జు చాలా మెత్తగా ఉంటుంది. ఐస్ క్రీమ్ ఫ్లేవర్‌ను కలిగి ఉంటుంది. కనుకనే ఈ అరటి పండ్లను ఐస్ క్రీమ్ బనానాస్ అని కూడా పిలుస్తారు. అంతేకానీ ఈ పండ్ల తొక్క లేదా లోపలి గుజ్జు చిత్రాల్లో చూపించినట్లు నిజంగానే నీలి రంగులో ఉండదు. కొందరు యూజర్లు నెటిజన్లను తప్పుదోవ పట్టించేందుకే సాధారణ అరటి పండ్లను ఫొటోషాప్ చేసి అలా నెట్‌లో వైరల్ చేశారని ఫ్యాక్ట్ చెక్ సంస్థలు తేల్చాయి.

### ఆగ్నేయాసియాలో సాగు ఎక్కువ..

ఇక బ్లూ జావా అరటి పండ్లు కేవలం కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పండుతాయి. ఆగ్నేయ ఆసియా ప్రాంతంతోపాటు హవాయి దీవుల్లో బ్లూ జావా అరటి పండ్లను బాగా పండిస్తారు. ఇండోనేషియా, ఫిలిప్పీన్స్‌లలోనూ ఈ అరటి పండ్లను ఎక్కువగా సాగు చేస్తారు. వీటి ధర చాలా ఎక్కువగా ఉంటుంది. వీటి ఐస్ క్రీమ్ ఫ్లేవర్ కారణంగా చాలా మంది ఈ పండ్లను ఇష్టంగా తింటారు. ఈ పండ్లు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. బ్లూ జావా అరటి పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

### అనేక ప్రయోజనాలు..

ఈ అరటి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా కూడా ఉంటుంది. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ పండ్లలో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. మూడ్‌ను మారుస్తుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. మానసిక ప్రశాంతత లభించేలా చేస్తుంది. విటమిన్ బి6 వల్ల మెదడు యాక్టివ్‌గా మారి ఆరోగ్యంగా ఉంటుంది. గర్భిణీలు ఈ పండ్లను తింటే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా బ్లూ జావా అరటి పండ్లను తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కానీ సామాజిక మాధ్యమాల్లో షేర్ అవుతున్న ఫొటోల మాదిరిగా ఇవి అచ్చం నీలి రంగులో ఉంటాయని భ్రమ పడకండి.

## తలనొప్పి తగ్గేందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌తో పనిలేదు..ఈ ఇంటి చిట్కాలను పాటిస్తే చాలు..



ప్రస్తుతం చాలా మంది నిత్యం తలనొప్పి సమస్యతో బాధపడుతున్నారు. దీన్ని పట్టించుకోకుండా అలాగే నిర్లక్ష్యం చేస్తే అది మైగ్రేన్‌గా కూడా మారుతోంది. తలనొప్పి వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. పని ఒత్తిడి, ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు వంటి కారణాల వల్ల చాలా మంది తలనొప్పి బారిన పడుతుంటారు. ఇక ఎండకాలం శరీరంలో నీరు త్వరగా ఆవిరైపోతుంది. దీంతో తలనొప్పి వస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడితే తలనొప్పి వస్తుంది. అయితే తలనొప్పి వస్తే అందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పలు పదార్థాలతోనే సహజసిద్ధంగా తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### అల్లం టీ..

ఎండాకాలంలో శరీరంలోని నీరు త్వరగా బయటకు పోతుంది. దీంతో డీహైడ్రేషన్ బారిన పడతారు. ఇది తలనొప్పిని కలగజేస్తుంది. ఒక వేళ మీకు వచ్చిన తలనొప్పి ఇలాంటిదే అయితే నీళ్లను బాగా తాగాలి. నీటి శాతం అధికంగా ఉండే పుచ్చకాయలు, తర్బూజా వంటి పండ్లతోపాటు కీరదోసను తినాలి. దీంతో శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందుతుంది. అలాగే శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. దీంతో తలకు రక్త ప్రసరణ మెరుగు పడి తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అల్లం టీని సేవిస్తున్నా కూడా తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి తలనొప్పిని తగ్గిస్తాయి. చిన్న అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి రోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఒక కప్పు మోతాదులో అల్లం టీని సేవించాలి. దీంతో కూడా తలనొప్పి తగ్గిపోతుంది.

### పెప్పర్‌మింట్ ఆయిల్..

పెప్పర్‌మింట్ ఆయిల్ మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీని ఎసెన్షియల్ ను తెచ్చి అందులో కాస్త ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరినూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని నుదుటిపై రాయాలి. రోజుకు ఇలా 2 సార్లు చేస్తే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. బాగా కాంతి ఎక్కువగా ఉండే వస్తువులను తదేకంగా చూసినా కొందరికి తలనొప్పి వస్తుంది. అంటే ఉదాహరణకు టీవీలు లేదా కంప్యూటర్లు, ఫోన్లకు బ్రైట్‌నెస్‌ను అధికంగా పెట్టి కొందరు చూస్తారు. ఇది అసలు మంచిది కాదు. కళ్లపై తీవ్రమైన ఒత్తిడి పడేలా చేస్తుంది. దీంతో తలనొప్పి వస్తుంది. కనుక డిజిటల్ తెరలను ఎల్లప్పుడూ చాలా తక్కువ బ్రైట్ నెస్‌లోనే వీక్షించాలి. అలాగే తలనొప్పి అధికంగా ఉన్నవారు అరటి పండ్లను తింటే మేలు జరుగుతుంది. ఈ పండ్లలో ఉండే మెగ్నిషియం, యాంటీ ఆక్సిడెంట్లు తలనొప్పిని తగ్గిస్తాయి.

### పండ్లు, నట్స్..

రాస్ప్ బెర్రీలు, బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. యాప్రికాట్స్ లేదా అంజీర్ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అలాగే మెగ్నిషియం అధికంగా ఉండే బాదం పప్పు, జీడిపప్పు, అవిసె గింజలు, చియా విత్తనాలు, గుమ్మడి కాయ విత్తనాలు, బ్రెజిల్ నట్స్ ను తింటుండాలి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ ఇ కూడా ఉంటాయి. ఇవి వాపులను, నొప్పులను తగ్గించేందుకు అద్భుతంగా పనిచేస్తాయి. కనుక తలనొప్పి అధికంగా ఉన్నవారు మెడిసిన్లను వాడకుండా ఈ చిట్కాలను పాటిస్తే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే ఏం చేసినా తలనొప్పి తగ్గడం లేదు అనుకునేవారు డాక్టర్‌ను కలిస్తేనే మంచిది.

# ఈ బంధం దృఢమైనది!



తెలంగాణ గవర్నర్ ఎవరు?' అని ఓ జర్నలిస్ట్‌ను అడిగినా వెంటనే పేరు చెప్పడం కష్టం. ఈ వ్యాసం రాయడానికి ముందు నేను కూడా గవర్నర్ పేరు జిష్ణుదేవ్ వర్మ అని గూగుల్‌లో చూసి తెలుసుకున్నా. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అధికారపక్షం, ప్రతిపక్ష నాయకుల పేర్ల కన్నా గవర్నర్ తమిళిసై పేరు, ప్రతిపక్ష నాయకురాలిగా ఆమె ప్రభుత్వంపై చేసే విమర్శలకు మీడియాలో బాగా ప్రచారం లభించేది. ఐటీ ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి వచ్చిన దాసోజు శ్రవణ్‌కుమార్ పేరును గవర్నర్ కోటా కింద బీఆర్ఎస్ ప్రభుత్వం సిఫారసు చేస్తే గవర్నర్ తమిళిసైకి శ్రవణ్‌లో రాజకీయ నాయకుడు కనిపించారు. సిఫారసును గవర్నర్ ఆమోదించలేదు. అదే ఖాళీలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోదండరాం రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం సిఫారసు చేస్తే గవర్నర్ ఆమోదించారు. కోదండరాం ఒక రాజకీయ పార్టీ ఏర్పాటుచేసి దానికి అధ్యక్షుడిగా ఉన్నారు. కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికల్లో పోటీ చేశారు. అయినా కోదండరాంలో రాజకీయ నాయకుడు కనిపించలేదు. బీజేపీకి నచ్చిన పార్టీ అధికారంలో ఉంటే గవర్నర్‌ల వ్యవహారం ఒక రకంగా ఉంటుంది. నచ్చకపోతే ఇంకో రకంగా ఉంటుంది. అందుకు గవర్నర్‌గా తమిళిసై వ్యవహార శైలియే ప్రధాన కారణం. నిజానికి బీజేపీ రాజకీయాల ప్రకారం రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికన్నా కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ప్రభుత్వాన్ని గవర్నర్ ఎక్కువ ఇబ్బంది పెడతారనుకుంటాం. కానీ, బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ నిర్ణయాలకు గవర్న ర్ అడుగడుగునా అడ్డంకులు కల్పిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గవర్నర్ పేరు జర్నలిస్ట్‌లకు సైతం గుర్తులేనంత సాఫీగా సాగిపోతున్నది. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల అనుబంధానికి ఇదో ఉదాహరణ. రాజకీయపక్షాల మధ్య ఒప్పందాలు, స్నేహాలు లిఖిత పూర్వకంగా ఉండవు. తమ తమ పార్టీల ప్రయోజనాల మేరకు పార్టీల మధ్య ఇలా అనుబంధాలు పెనవేసుకుంటాయి. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలకు ఉమ్మడి శత్రువు బీఆర్ఎస్. దీనివల్ల అనివార్యంగా కాంగ్రెస్, బీజేపీల మధ్య అనుబంధం ఏర్పడుతున్నది. ఒకవేళ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తాము ఉధృతంగా ఉద్యమించినా ఇప్పటికిప్పుడు మేం అధికారంలోకి రాం, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మా ఉద్యమం వల్ల బీఆర్ఎస్‌కే లాభమనే భావన బీజేపీలో ఉండటం సహజం. పైకి ప్రకటించకపోయినా బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండింటిలో ఒక పార్టీ కోరుకోమంటే కాంగ్రెస్ అధికారంలోకి రావడమే మేలని బీజేపీ కోరుకుంటుంది. కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ బలహీనపడుతుంది, అప్పుడు ఆ స్థానాన్ని తాము తీసుకోవచ్చనే ఆలోచనలో బీజేపీ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతుంది. అందుకే, రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలు ఎన్ని ఉన్నా బీజేపీ మాత్రం ఇంకా బీఆర్ఎస్‌నే విమర్శిస్తున్నది. 'కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో అడవులను నాశనం చేస్తున్నది' అని హెచ్‌సీయూ వ్యవహారంలో ప్రధాని విమర్శిస్తే తెలంగాణలో మాత్రం ఏ ఒక్క బీజేపీ నాయకుడు నోరు మెదపలేదు. అంటే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్, బీజేపీ బద్ధ శత్రువులైనా ఈ రెండు పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఒకరి పట్ల ఒకరు సానుకూల ధోరణితో ఉన్నారనేది సుస్పష్టం. 'కాంగ్రెస్ ముక్త్ భారత్' నినాదం ఇచ్చిన పార్టీ బీజేపీ. దేశవ్యాప్తంగా ఆ పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతున్నట్టు చెప్పుకుంటున్న పార్టీ కాంగ్రెస్. దేశవ్యాప్తంగా ఈ రెండు పార్టీలు పరస్పరం ఆగర్భ శత్రువుగా భావిస్తాయి. కానీ, తెలంగాణలో మాత్రం వీటికి విడదీయరాని అనుబంధం ఉన్నది. రాజకీయ పార్టీలు తమ ప్రయోజనం కోసమే పనిచేస్తాయి. ఏ రాజకీయ పార్టీ కూడా మరో పార్టీ ప్రయోజనం కోసం పనిచేయదు. బీజేపీ తమ రాజకీయ ప్రయోజనం కోసమే కాంగ్రెస్ పట్ల అనుకూల వైఖరితో ఉంటున్నది. అదేవిధంగా కాంగ్రెస్ సైతం తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ పట్ల సానుకూల వైఖరితో ఉంటున్నది. ఈ రెండు జాతీయ పార్టీల ఉమ్మడి శత్రువు బీఆర్ఎస్. ఈ మధ్య కేంద్రమంత్రి బండి సంజయ్ ఓ సమావేశంలో మాట్లాడుతూ 'కాంగ్రెస్‌కు క్యాడర్ ఎక్కడుంది? బీఆర్ఎస్‌పై మనం పోరాడితే రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాడు' అని ప్రకటించారు. ఇందులో కొంత నిజం ఉన్నది. చివరికి బండి సంజయ్ స్వయంగా రంగంలోకి దిగి బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పదవ తరగతి ప్రశ్న పత్రాన్ని లీక్ చేయించి ఉద్యమించారు. విచారణలో బండి సంజయ్ సెల్‌ఫోన్‌ను పోలీసులు అడిగితే పోయిందని చెప్పారు. ప్రభుత్వంపై పోరాడేందుకు విద్యార్థుల భవిష్యత్తును సైతం నాశనం చేసేందుకు పేపర్ లీక్ చేయించిన బండి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయినా మౌనంగా ఉన్నారంటే బీజేపీ, కాంగ్రెస్ మైత్రిని అర్థం చేసుకోవచ్చు. హెచ్‌సీయూ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టి, రాత్రికి రాత్రి వంద ఎకరాల్లో చెట్లను నరికితే వన్యప్రాణులు మరణించడంపై సుప్రీంకోర్టు సీరియస్ అయిం ది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని జైలుకు పంపుతామని హెచ్చరించింది. ఇది మాట వరుసకు హెచ్చరిక కాదు, చెట్లు కూల్చిన వంద ఎకరాల్లో తిరిగి మొక్కలు నాటడం గురించి ప్రశ్నించి, లేకపోతే అక్కడే జైలు నిర్మించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని జైలుకు పంపుతామని తాజాగా బుధవా రం సుప్రీం కోర్టు హెచ్చరించింది. సుప్రీం కోర్టు సైతం సీరియస్‌గా తీసుకున్న ఈ అంశాన్ని బీజేపీ మాత్రం పట్టించుకోవడం లేదు. పైగా బీజేపీ నాయకులు ఇంకా బీఆర్ఎస్ పార్టీనే రాష్ట్రంలో అధికారంలో ఉం దని భావిస్తూ%ొ% హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో సైతం బీఆర్ఎస్‌నే విమర్శిస్తున్నారు. ఈ భూముల వ్యవహారంలో బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా, ప్రభుత్వానికి అనుకూలంగా వాదిస్తున్నారు. తమిళనాడులో బిల్లులు ఆమోదించకుండా ప్రభుత్వాన్ని గవర్నర్ ముప్పు తిప్పలు పెడితే చివరికి ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. ఒక్క తమిళనాడులోనే కాదు, కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు ఢిల్లీలో సైతం ఇదే పరిస్థితి. బీజేపీ, దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్రాల్లో గవర్నర్‌లతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి సమస్యనే ఎదుర్కొంటున్నాయి. కానీ, తెలంగాణలో మాత్రం ఇందుకు భిన్న పరిస్థితులున్నాయి. అంటే తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల బంధం ఎంత దృఢంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.

# వారిలో.. షో-ఆఫ్ సిండ్రోమ్



సోషల్ మీడియా ఇప్పుడు జీవితంలో భాగమైంది. ఉదయం కాఫీతో సెల్ఫీ నుంచి రాత్రి గుడ్‌నైట్ ఎమోజీ వరకు అన్నీ ఇక్కడే కనిపిస్తాయి. సామాన్యుల నుంచి రాజకీయ నాయకులు, అధికారుల వరకు అందరూ దీన్ని వాడుతున్నారు. ఒకప్పుడు సమాచార షేరింగ్ కోసం వచ్చిన ఈ వేదిక ఇప్పుడు షో-ఆఫ్ సిండ్రోమ్‌గా మారింది. ఎందుకిలా? దీని ప్రభావం ఏంటి? %సోషల్ మీడియా ప్రచారంతోనే పాలన చేయగలమనే భావన నాయకులు, సెలెబ్రిటీల్లో పెరిగిపోతున్నది. సోషల్ మీడియాలో వాళ్లు చెప్పేవన్నీ గొప్పగానే అనిపిస్తాయి. కానీ, వాటి అమలు మాత్రం ప్రశ్నార్థకంగానే ఉంటుంది. ఇక ఏఐ రాకతో మరింత ఎఫెక్టివ్‌గా భావోద్వేగ పోస్టులు, ఆకర్షణీయమైన వీడియోలు కుమ్మరిస్తున్నారు. సోషల్ మీడియా ఒకప్పుడు స్నేహితులతో మాట్లాడే సాధనంగా ఉండేది. ఇప్పుడు ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టా, యూట్యూబ్ ఇలా సామాజిక మాధ్యమాల విప్లవం విస్తరించింది. వాట్సాప్‌లో స్టేటస్‌లు, టెలిగ్రామ్ గ్రూప్‌లు కూడా జోడయ్యాయి. రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచారం కోసం వీటిని వాడుతున్నారు. అధికారులు తమ పనులను ప్రచారం చేసుకుంటున్నారు. సామాన్యులు సెల్ఫీలు, రీల్స్‌తో బిజీగా గడిపేస్తున్నారు. ఈ వేదిక ఇప్పుడు లైక్‌లు, షేర్ల కోసం పోటీపడే రణరంగంగా మారిపోయింది. దీంతో ఇంప్రెషన్ మేనేజ్‌మెంట్ పుట్టుకొచ్చింది. ఇది ఇతరుల మనస్తత్వాన్ని ప్రభావితం చేసేందుకు వేసే ఎత్తుగడ. ఎవరి ప్రభావం ఎక్కువగా ఉంటుందో, ఎవరు ఎక్కువ లైకులు, షేర్స్, కామెంట్లు సాధిస్తారో అనేది లక్ష్యంగా మారిపోయింది. అధికారులు, రాజకీయ నాయకులు తమ పనులను గొప్పగా చూపించుకోవడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. ప్రతిరోజూ చేసే సాధారణ కార్యక్రమాలను కూడా అసాధారణ ఘట్టాలుగా ప్రొజెక్ట్ చేస్తున్నారు. ఒక సమావేశానికి హాజరైనా, షేక్ హ్యాండ్ ఇచ్చినా.. దాన్నో చారిత్రక క్షణంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. పబ్లిక్ సర్వీస్ కన్నా, సెల్ఫ్-ప్రొమోషన్ మిన్నఅన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.

### రోజువారీ ఉదాహరణలు

సామాన్యంగా వ్యక్తులు తమకు అనుకూలమైన అభిప్రాయాన్ని ప్రజల్లో జొప్పించేందుకు ఈ సోషల్ మీడియాను బలంగా ఉపయోగిస్తారు. పత్రికలు, టీవీ లాంటి సంప్రదాయ మీడియా వేదికల్లో పబ్లిష్ అయ్యేవి, ప్రసారం అయ్యే వాటికి కొంత ప్రామాణికత ఉంటుంది. కానీ, సోషల్ మీడియా వేదికలపై ఎలాంటి నియంత్రణ కనిపించదు. వాస్తవికత పక్కన పెట్టేసి.. తమ గురించి, తమ పనితీరు గురించి ఎవరు పడితే వారు, ఏవేవో కథనాలు ప్రచారం చేసుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు సైతం ఈ ధోరణికి అలవాటుపడ్డారు. లైక్‌లు, కామెంట్లు, షేర్ల కోసం పిల్లల నుంచి పెద్దల వరకు కొందరు తక్కువ స్థాయి కంటెంట్ పోస్టు చేస్తున్నారు. మొత్తంగా చెప్పాలంటే ఎవరైనా తాము చేసిన పనికన్నా.. ప్రచారానికే ఎక్కువగా ఆరాటపడుతున్నారు.

### సెల్ఫ్‌డబ్బా..

సోషల్ మీడియాలో మీ గురించి ఇతరులు ఏం ఆలోచిస్తారనేది ముఖ్యమైంది. ఒక నాయకుడు రోజూ పోస్టు పెడితే అతను చాలా చురుగ్గా ఉన్నట్టు కనిపిస్తుంది. నిజంగా గ్రౌండ్ లెవల్‌లో ఆ పని జరిగిందా అంటే అనుమానమే! 'నేను ఇలా చేశాను' అని చెప్పడం రివాజుగా మారింది. నిపుణులు దీన్ని 'నార్సిసిజం ఎపిడెమిక్'గా అభివర్ణిస్తున్నారు. ప్రభావం చూపే వ్యక్తిగా నిలవాలనే తపన, విజయవంతమైన నాయకుడిగా గుర్తింపు పొందాలనే కోరికతో వర్చువల్ స్ట్రాటజీని అమలు చేస్తున్నారు. సోషల్ మీడియాను సెల్ఫ్‌డబ్బా కొట్టుకోవడానికి వేదికగా మార్చేశారు.

### లైక్‌లతో ఆనందం

సోషల్ మీడియాలో లైక్స్, షేర్స్, కామెంట్లు పొందడమే ప్రధాన లక్ష్యంగా మారుతున్నది. పోస్టు చేసిన ప్రతిసారీ మరింత స్పందన రావాలని చూసే ఈ సైకిల్‌ను 'డోపమైన్ రష్' అని పేర్కొంటున్నారు నిపుణులు. వాస్తవ పాలన కన్నా, సోషల్ మీడియా ట్రెండ్స్‌లో కనిపించడమే వీళ్లకు ముఖ్యం అన్నమాట. ప్రజల్లో తమ 'డిజిటల్ ఇమేజ్' మెరుగుపడితే, నిజమైన పనితీరు ఎలా ఉన్నా ఫలితాలు సాధించొచ్చనే భావన పెరగడమే ఇందుకు కారణం. సోషల్ మీడియా ప్రచారంతోనే పాలన చేయగలమనే భావన నాయకులు, సెలెబ్రిటీల్లో పెరిగిపోతున్నది. సోషల్ మీడియాలో వాళ్లు చెప్పేవన్నీ గొప్పగానే అనిపిస్తాయి. కానీ, వాటి అమలు మాత్రం ప్రశ్నార్థకంగానే ఉంటుంది. ఇక ఏఐ రాకతో మరింత ఎఫెక్టివ్‌గా భావోద్వేగ పోస్టులు, ఆకర్షణీయమైన వీడియోలు కుమ్మరిస్తున్నారు. ఇవి చూడటానికి బాగుంటాయి. కానీ, వీటిలోని నిజాయతీ మాత్రం శంకించాల్సిందే! 'సోషల్ మీడియా ఒక సాధనంగా ఉండాలి. అది ప్రజా సేవను మరిచేలా మారకూడదు' అనేది నిపుణుల మాట. విజయాలను పంచుకోవడం మంచిదే. కానీ, డిజిటల్ ప్రచారం నిజమైన పాలనను దాటిపోకూడదు.

## రాష్ట్రపతికి ఎలా ఆదేశాలిస్తారు? సుప్రీంకోర్టు వ్యాఖ్యలను తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి



రాష్ట్రపతి, గవర్నర్లను ఉద్దేశిస్తూ ఇటీవల అత్యున్నత న్యాయస్థానం కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లులను డెడ్‌లైన్‌లోగా క్లియర్ చేయాలని రాష్ట్రపతి, గవర్నర్లకు ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. సుప్రీంకోర్టు చేసిన ఆ వ్యాఖ్యలను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ తప్పుపట్టారు. న్యాయ వ్యవస్థ వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే అధికారం కోర్టులకు లేదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణను ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఓ న్యూక్లియర్ మిస్సైల్ తరహా వాడుతున్నట్లు ఆరోపించారు. ఇవాళ ఢిల్లీలోని వైస్ ప్రెసిడెంట్ ఎంక్లేవ్‌లో జరిగిన 6వ రాజ్యసభ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత రాష్ట్రపతి పదవి చాలా అత్యున్నతమైందని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు శపథం చేసి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఇటీవల ఓ తీర్పులో రాష్ట్రపతికి సూచన చేశారని, ఇంతకీ మనం ఎక్కడికి వెళ్తున్నామని, దేశంలో ఏం జరుగుతోందని, సున్నితమైన అంశాల్లో మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి అంశాలపై కేసు ఫైల్ చేయాలా వద్దా అన్న అంశం సరికాదన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యం కోసం మనం వేడుకోలేదన్నారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. సుప్రీం వ్యాఖ్యలను పరిశీలిస్తే జడ్జీలే శాసన వ్యవహారాలు చూస్తున్నట్లు ఉందన్నారు. ఎగ్జిక్యూటి ఆదేశాలు అమలు చేస్తున్నట్లు ఉందన్నారు. సూపర్ పార్లమెంట్‌ను జడ్జీలు నడిపిస్తున్నట్లు ఉందన్నారు. దేనికీ బాధ్యత లేనట్లుగా వ్యవహరిస్తున్నారని, ఇది ఈ నేల విధానాలకు వర్తించదు అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రపతిని ఆదేశించే పరిస్థితి సరికాదు అని, అసలు ఏ ఆధారంగా అలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉందన్నారు. దానికి కూడా అయిదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు చేయాలన్నారు. న్యాయవ్యవస్థకు ప్రజాస్వామ్య దళాల పట్ల ఆర్టికల్ 142 ఓ న్యూక్లియర్ మిస్సైల్‌గా మారిందన్నారు.

# స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు.. సెన్సెక్స్ 1,500 పాయింట్లు జంప్..!



దేశీయ స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు కొనసాగింది. అన్ని రంగాల్లో కొనుగోళ్లు కనిపించడంతో లాభపడ్డాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 78వేల మార్క్ ఎగువన ముగియగా.. నిఫ్టీ 24వేల పాయింట్లకు చేరువైంది. ఉదయం నష్టాల్లో మార్కెట్లు మొదలైనా.. ఆ తర్వాత కోలుకున్నాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లతో ర్యాలీ కొనసాగింది. క్రితం సెషన్ (77,044.29)తో పోలిస్తే సెన్సెక్స్ 76,968.02 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో ఈ క్రమంలో సెన్సెక్స్ 76,665.77 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి దూసుకెళ్లాయి. చివరి వరకు అదే ఊపును కొనసాగించాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 78,616.77 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 1,508.91 పాయింట్లు పెరిగి.. 78,553.20 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 414.45 పాయింట్లు పెరిగి.. 23,851.65 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,340 షేర్లు లాభపడగా.. 1,468 షేర్లు పతనమయ్యాయి. టెలికాం, పీఎస్‌యూ, బ్యాంక్, ఆయిల్, గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ ఒకటి నుంచి రెండుశాతం వరకు పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం వృద్ధిని నమోదు చేశాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎటర్నల్ లాభాలను ఆర్జించాయి. విప్రో, హీరో మోటోకార్ప్, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నష్టపోయాయి.

# చైనాపై 245 శాతం టారిఫ్.. అమెరికా బెదిరింపులకు భయపడేది లేదంటున్న డ్రాగన్

మరో 100 శాతం సుంకాలు విధించిన అమెరికా

ఇరు దేశాల మధ్య తీవ్రరూపం దాల్చిన వాణిజ్య యుద్ధం

చర్చలకు ట్రంప్ ఆఫర్.. చైనాకు నూతన వాణిజ్య దూత



అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రరూపం దాల్చింది. పరస్పరం ప్రతీకార సుంకాలతో ఇరు దేశాలు తగ్గేదేలే అంటున్నాయి. తాజాగా చైనా నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తులపై మరో 100 శాతం అదనపు సుంకాలు వచ్చిపడ్డాయి. ఈ మేరకు అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారిక ఆదేశాలు జారీ చేసినట్టు వైట్‌హౌజ్ వర్గాలు బుధవారం ప్రకటించాయి. దీంతో చైనాపై సుంకాల భారం 245 శాతానికి చేరినైట్టెంది. మంగళవారం రాత్రే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోగా.. అమెరికాకు చెందిన బోయింగ్ విమానాలను చైనాకు చెందిన ఏ విమానయాన సంస్థ తీసుకోవద్దని జిన్‌పిన్ సర్కారు హుకుం జారీ చేసిన నేపథ్యంలోనే ఈ సుంకాల పెంపు చోటుచేసుకున్నది. ఆయా దేశాల సుంకాలతో దిగాలుపడిన అమెరికా ఆర్థిక వ్యవస్థకు పూర్వ వైభవం తేవడమే లక్ష్యంగా.. ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఈ ప్రతీకార సుంకాలకు రెండు వారాల క్రితం తెరతీసిన విషయం తెలిసిందే. అయితే ఇంటా-బయట ఆందోళనలు చెలరేగడం, మదుపరుల భయాలతో స్టాక్-బాండ్ మార్కెట్లు భీకర నష్టాల్లోకి జారుకోవడంతో వెనక్కితగ్గిన ట్రంప్ సర్కారు.. 90 రోజులపాటు సుంకాల అమలును వాయిదా వేసింది. కానీ చైనాకు మాత్రం ఈ ఊరట దక్కలేదు. అమెరికా సుంకాలకు దీటుగా స్పందించడమే కారణం. ఇక భారత్‌సహా అనేక దేశాలు అమెరికాతో వాణిజ్య ఒప్పందాలకు ప్రయత్నిస్తుండగా, బంతి చైనా కోర్టులోనే ఉందని, ట్రేడ్ వార్‌కు ముగింపు పలకాలో.. వద్దో ఆ దేశమే తేల్చుకోవాలని ట్రంప్ వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ట్రంప్ బెదిరింపులకు భయపడేది లేదని చైనా తెగేసి చెప్తున్నది. ఇప్పటికే చైనాలోకి వచ్చే అమెరికా వస్తూత్పత్తులపై 125 శాతం సుంకాలను అమల్లోకి తెచ్చిన జిన్‌పిన్ సర్కారు.. ఎలక్ట్రానిక్, రక్షణ రంగ ఉత్పత్తుల తయారీకి అవసరమైన ప్రధాన ఖనిజాల ఎగుమతులకు బ్రేక్ వేసిన సంగతి విదితమే.

### చర్చల కోసం లీ..

అమెరికాతో ట్రేడ్ వార్ తారస్థాయికి చేరిన నేపథ్యంలో ప్రపంచ దేశాల మద్దతు కోసం చైనా గట్టిగానే ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలోనే కొత్త అంతర్జాతీయ వాణిజ్య దూతను జిన్‌పిన్ సర్కారు నియమించింది. లీ చెంగాంగ్‌ను తమ నూతన ఇంటర్నేషనల్ ట్రేడ్ రిప్రజెంటేటివ్‌గా బుధవారం చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే సుంకాల ప్రతిష్ఠంభనకు తెర దించేందుకు ట్రంప్ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఇది మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. పైగా 2020లో అప్పటి ట్రంప్ సర్కారుతో ఏర్పడ్డ ప్రతీకార సుంకాల పోరుకు స్వస్తి చెప్పేందుకు చైనా జరిపిన చర్చల్లో లీ పాల్గొనడం గమనార్హం. గతంలో ఈయన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో చైనాకు అధికార ప్రతినిధిగా కూడా ఉన్నారు. ఇక ఇప్పటికే అమెరికా సుంకాలపై చైనా డబ్ల్యూటీవోలోనూ పోరాడుతున్నది తెలిసిందే. అలాగే అధిక సుంకాలను ఎదుర్కొంటున్న యూరోపియన్ యూనియన్ (ఈయూ) తదితర దేశాల మద్దతు కోసమూ త్రీవంగానే ప్రయత్నిస్తున్నది. ఇదిలావుంటే ఈ ఏడాది జనవరి-మార్చి త్రైమాసికంలో చైనా జీడీపీ అంచనాలను మించి 5.4 శాతంగా నమోదైంది. టారిఫ్ వార్ నడుమ గ్లోబల్ మార్కెట్‌లో ఆ దేశ ఎకానమీపై ఏర్పడ్డ భయాలను ఈ గణాంకాలు తొలగించేస్తుండటం విశేషం.

# గ్రీన్ ఎనర్జీలోకి భారీగా పెట్టుబడులు



రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు రెండు సంస్థలు ముందుకొచ్చాయి. రూ. 27 వేల కోట్లతో 5,600 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేందుకు ఎకోరేస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ముందుకొచ్చింది. రాష్ట్రంలోని 15 జిల్లాల్లో రూ.2 వేల కోట్లతో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టులను నెలకొల్పడానికి జీపీఆర్ఎస్ ఆర్య ప్రైవేట్ లిమిటెడ్ ముందుకొచ్చింది. ఈ మేరకు బుధవారం రాజేంద్రనగర్‌లోని టీజీఐఆర్‌డీలో టీజీ రెడ్కోతో ఈ రెండు సంస్థలు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వరిగడ్డితో కంప్రెస్డ్ బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేయడానికి జీపీఆర్ఎస్ ఆర్య సంస్థ ముందుకు రావడం పట్ల భట్టి విక్రమార్క అభినందించారు. దావోస్ పర్యటనలో తమ ప్రభుత్వం సన్‌పెట్రో కంపెనీ రూ.20 వేల కోట్లతో 3,400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నదన్నారు.

# మీ కుమార్తె వివాహం నాటికి రూ. 55 లక్షలు కావాలా? ఇలా చేయండి.. అదిరిపోయే స్కీమ్



వారి పెళ్లీడు వచ్చే వరకు ఖర్చుల విషయంలో ఇబ్బంది ఉండదు. లక్షల రూపాయలు పొదుపు చేసుకోవచ్చు. ఇప్పుడు వారు విద్య, కెరీర్‌లకు ప్రాధాన్యత ఇస్తారు. కానీ వివాహ ఖర్చులు కీలకమైన ఆందోళనగా మిగిలిపోయాయి. దీని వలన వారు వివిధ పెట్టుబడి ఎంపికలను.. తల్లిదండ్రులు తమ కుమార్తె వివాహ ఆర్థిక విషయాలపై మాత్రమే దృష్టి సారిస్తుంటారు. అయితే ఆడ పిల్లల విషయంలో తల్లిదండ్రులు ఆర్థిక విషయాలలో ముందు నుంచే ప్లాన్ చేసుకోవడం చాలా ముఖ్యం. వారి చదువులు, పెళ్లిళ్ల ఖర్చుల కోసం ముందు నుంచి పొదుపు చేసుకుంటే వారి పెళ్లీడు వచ్చే వరకు ఖర్చుల విషయంలో ఇబ్బంది ఉండదు. లక్షల రూపాయలు పొదుపు చేసుకోవచ్చు. ఇప్పుడు వారు విద్య, కెరీర్‌లకు ప్రాధాన్యత ఇస్తారు. కానీ వివాహ ఖర్చులు కీలకమైన ఆందోళనగా మిగిలిపోయాయి. దీని వలన వారు వివిధ పెట్టుబడి ఎంపికలను అన్వేషించాల్సి వస్తుంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక స్కీమ్‌ను అమలు చేస్తోంది. సుకన్య సమృద్ధి యోజన అనేది కుమార్తె భవిష్యత్తు కోసం సురక్షితమైన, ప్రభుత్వ మద్దతుతో కూడిన పెట్టుబడి. ప్రస్తుత 8.2% వడ్డీ రేటుతో 21 సంవత్సరాలలో నెలవారీ రూ. 10,000 పెట్టుబడితో రూ. 55,42,062 రాబడి లభిస్తుంది. సుకన్య సమృద్ధి యోజన 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికల కోసం రూపొందించిన పథకం ఇది. డిపాజిట్లు 15 సంవత్సరాలకు సంవత్సరానికి రూ. 250 నుండి రూ. 1.5 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. 21 సంవత్సరాలలో మెచ్యూరిటీ చెందుతాయి. 80%జ% కింద పన్ను ప్రయోజనాలు వర్తిస్తాయి. 18 సంవత్సరాల వయస్సులో విద్య కోసం పాక్షిక ఉపసంహరణలు అనుమతి ఉంటుంది. ఖాతాను 18 సంవత్సరాల తర్వాత మూసివేయవచ్చు.

మీరు చేసే డిపాజిట్: ఆర్థిక సంవత్సరానికి కనీసం రూ. 250, గరిష్టంగా రూ. 1.5 లక్షలు

యూజర్లకు శుభవార్త.. ఇక వాట్సాప్ స్టేటస్‌లో 90 సెకన్ల వీడియో.

ఖాతా తెరవడానికి వయస్సు: ఆడపిల్ల వయస్సు 10 సంవత్సరాల కంటే తక్కువ ఉండాలి.

ఎక్కడ అకౌంట్ తీయాలి: ఏదైనా పోస్టాఫీసు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకు శాఖలో

వడ్డీ రేటు: 8.2% చక్రవడ్డీ వార్షిక వడ్డీ రేటు (జనవరి-మార్చి 2024 త్రైమాసికానికి)

పన్ను ప్రయోజనాలు: ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80%జ% కింద రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడులపై పన్ను మినహాయింపు

మెచ్యూరిటీ: ఈ పథకం 21 సంవత్సరాల తర్వాత లేదా ఆడపిల్ల 18 సంవత్సరాల వయసుకు వచ్చిన తర్వాత మెచ్యూర్ అవుతుంది.

ఉపసంహరణ: ఆడపిల్లకు 18 ఏళ్లు నిండిన తర్వాత లేదా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన తర్వాత, ఖాతాలో జమ చేసిన మొత్తంలో 50% విద్య కోసం ఉపసంహరించుకోవచ్చు.

# పరుగులు తీస్తున్న పుత్తడి.. లక్ష చేరువులో తులం బంగారం.. నేడు ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయంటే






పసిడి ప్రియులకు షాక్ ఇస్తూ బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. ఆల్ టైం హైకి చేరుకున్నాయి. తొలిసారిగా తులం బంగారం లక్ష చెరువులో ఉంది. ఇలా బంగారం ధర పెరగడానికి కారణం అమెరికా అక్ష్యకుడు ట్రంప్ తెరతీసిన ప్రతీకార సుంకాలు అని మార్కెటింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. మదుపరులు తమ పెట్టుబడులను పుత్తడిలో పెట్టడంతో బంగారం ధర ఆకాశాన్ని తాకుతుంటే.. అదే బాటలో వెండి ధర కూడా పయనిస్తోంది. భారతీయులకు బంగారానికి అవినావభావ సంబంధం ఉంది. పెళ్ళిళ్ళు, పంక్షన్లు, పుట్టిన రోజు ఏ సందర్భంలోనైనా ముందుగా అందరి ఆలోచన బంగారం కొనుగోలు చేయడం వైపే.. బంగారం నగలు అందంకోసం మాత్రమే కాదు.. ఆర్థిక భరోసాని ఇస్తుంది. పైగా గత కొన్ని ఏళ్లుగా బంగారాన్ని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. దీంతో పసిడి ధరలు స్థిరంగా ఉండడం లేదు. అంతర్జాతీయ విపణికి అనుగుణంగా పసిడి ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. అంతేకాదు డాలర్ మారకపు విలువ కూడా దేశీయంగా పుత్తడి ధరలపై ప్రభావం చూపుతుంది. పసిడి తర్వాత అంతగా కొనుగోలుకి ఆసక్తి చూపించే లోహం వెండి. అందుకనే వీటి ధరలను ఎప్పటికప్పుడు వినియోగ దారులు తెలుసుకోవాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో ఈ రోజు తెలుగు రాష్ట్రాలలో ప్రధాన నగరాలతో సహా దేశీయంగా ఉన్న ప్రధాన నగరాల్లో ఈ రోజు బంగారం వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

హైదరాబాద్ లో పసిడి ధర ఈరోజు స్వల్పంగా పెరిగింది. అదే సమయంలో బంగారం ఆల్ టైం హై కి చేరుకుంది. ఈ రోజు 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,160 చేరుకుంది. ప్యూర్ గోల్డ్ అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.96,180లకు చేరుకుంది. ఇవే ధరలు తెలుగురాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన వరంగల్, పొద్దుటూరు, రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నంలో కూడా కొనసాగుతున్నాయి.

### దేశంలో ప్రధాన నగరాల్లో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

హనుమంతుడిని ఏ రూపంలో పూజిస్తే ఎటువంటి ఫలితాలను అందుకుంటారో తెలుసా దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 88,310లకు చేరుకోగా.. ప్యూర్ గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 96330లకు చేరుకుంది.

దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 88160లకు చేరుకుంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం 96,180 వద్ద కొనసాగుతోంది.

చెన్నైలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ.88160లకు చేరుకోగా.. ప్యూర్ గోల్డ్ పది గ్రాములు 96,180లకు చేరుకుంది. ఇవే ధరలు దేశంలో ప్రధాన నగరాలైన కేరళ, కోల్ కత, బెంగుళూరుల్లో కూడా కొనసాగుతున్నాయి.

### ఈ రోజు వెండి ధర ఎలా ఉన్నదంటే

బంగారం తర్వాత వెండి ని కొనుగోలు చేయడానికి ఆసక్తిని చూపిస్తారు. వెండిని ఆభరణాలు, నాణేలు, వంటపాత్రల తయారీకోసం మాత్రమే కాదు విద్యుత్ పరికరాలలో, అద్దాలు, రసాయనిక చర్యలలో ఉత్ప్రేరకంగా కూడా యూజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వెండి కొనడానికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ రోజు వెండి బంగారం బాటలో నడుస్తూ స్వల్పంగా పెరుగుదల నమోదు చేసుకుంది. నిన్నటి తో పోలిస్తే కిలోకి వంద రూపాయల మేర పెరిగి రూ. 1,10,100లకు చేరుకుంది. ఇవే ధరలు హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతుండగా.. ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో వెండి కొంత మేర తగ్గుతుంది.

# పెళ్లి అయినవారి దగ్గర ఎంత బంగారం ఉంచుకోవచ్చు..? పెళ్లి కాని వారి దగ్గర ఎంత ఉండొచ్చు..?

ఇప్పుడంతా గోల్డ్ టైమ్ నడుస్తోంది. ఎక్కడ చూసినా.. ఎక్కడ విన్నా ఒకటే మాట..! బంగారం ధర లక్ష రూపాయలకు పోతుందట కదా అనే మాటే వినిపిస్తోంది. ఈ టైమ్‌లో బంగారాన్ని కొనడమే కాదు.. అమ్మడం కూడా ఎక్కువగానే జరుగుతోంది. మరి బంగారం అమ్మితే పన్ను కట్టాల్సిందేనా? అసలు ఇంట్లో ఎంత బంగారాన్ని ఉంచుకోవచ్చు? పెళ్లి అయిన వారి దగ్గర ఎంత బంగారం ఉండాలి..? పెళ్లి కాని వారి దగ్గర ఎంత ఉండాలి.? భారతీయులకు బంగారానికి అవినాభావ సంబంధం ఉంది. భారతదేశంలో బంగారం అనేది ఆభరణంగా మాత్రమే కాకుండా.. ఆర్థిక భద్రతకు కూడా కీలకంగా ఉంటుంది. సంక్షోభ సమయాల్లో ఇది ఆదుకుంటుందనే భరోసా. సురక్షిత పెట్టుబడి సాధనంగా కూడా భావిస్తారు. పెద్దమొత్తంలో కొని రేట్లు పెరిగినప్పుడు అమ్ముతుంటారు. గోల్డ్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టి సంపాదిస్తున్న వారు కూడా ఉన్నారు. అందుకే ఇప్పుడు బంగారంపై పెట్టుబడి బహురూపాలుగా విస్తరించింది. అయితే గతంలో బంగారానికి లెక్కా పత్రం ఉండేది కాదు. కానీ ఇప్పుడు మాత్రం ఖచ్చితంగా లెక్కలుండాల్సిందే. పన్ను కట్టాల్సిందే.

### గోల్డ్ బాండ్స్‌లో పెట్టుబడులకు లాభం వచ్చినా ట్యాక్స్

ఆభరణాలు, నాణేలు, బార్లు రూపంలో బంగారాన్ని కొనుగోలు చేస్తే వాటిని ఎంత కాలానికి విక్రయించారు అనే అంశంపై పన్ను ఆధారపడి ఉంటుంది. బంగారాన్ని కొనుగోలు చేసిన 3 సంవత్సరాల్లోపు విక్రయిస్తే స్వల్ప కాలంగానూ.. మూడేళ్లు మించితే దీర్ఘకాలంగానూ పరిగణించి మూలధన లాభంపై పన్ను విధిస్తారు. దీర్ఘ కాల పెట్టుబడులపై లాభాలు వస్తే పన్నులు కట్టాల్సి ఉంటుంది. బంగారాన్ని అమ్మి లాభాలు సంపాదిస్తే అందులో 20 శాతం క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ ఖచ్చితంగా కట్టాల్సిందే. బంగారం కొన్న మూడేళ్ల తర్వాత అమ్మితే ఎంత మొత్తంలో లాభం వచ్చిందో అందులో ఇరవై శాతం క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ కింద ప్రభుత్వానికి చెల్లించాల్సిందే. దానికి మినహాయింపులు లేవు. అలాగే గోల్డ్ బాండ్స్‌లో పెట్టుబడులు పెట్టినప్పుడు కూడా ఆ బాండ్స్‌లో వచ్చే లాభంలో ప్రభుత్వానికి కొన్ని స్కీములను బట్టి 10 నుంచి 20 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది.



### ఇంట్లో ఉన్న బంగారానికి ప్రూఫ్స్ తప్పని సరి

ఇక భారత ఆదాయపు పన్ను శాఖ నిబంధనల ప్రకారం.. ఇంట్లో ఎంత బంగారం అయినా దాచుకోవచ్చు. అయితే దీనికి కచ్చితమైన ప్రూఫ్స్ ఉండాలి. నిర్ణీత పరిమితికి మించి బంగారాన్ని ఇంట్లో ఉంచుకుంటే.. దానికి సంబంధించిన రుజువులు చూయించాలని చెబుతోంది సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్. బంగారం కొనుగోలు రిసిప్ట్స్ నుంచి దానికి డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందనేది చూయించాల్సి వస్తుంది. పరిమితికి మించి బంగారం ఉన్నట్లయితే అప్పుడు రుజువులు చూయించాలి లేకుంటే ఆదాయపు పన్ను శాఖ దీనిని సీజ్ చేస్తుంది.

### ఎవరి వద్ద ఎంత బంగారం ఉండొచ్చు..?

ఇక ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. ఎలాంటి ప్రూఫ్స్ లేకుండా మహిళలు, పురుషులు ఎంత బంగారం కలిగి ఉండొచ్చో కూడా నిబంధనలు ఉన్నాయి. పెళ్లైన మహిళలు తమ దగ్గర 500 గ్రాములు లేదా 50 తులాల వరకు గోల్డ్ ఉంచుకోవచ్చు. పెళ్లి కాని యువతులకు అయితే పరిమితి 250 గ్రాములుగా ఉంది. ఇక పురుషులు తమ దగ్గర ప్రూఫ్స్ లేకుండా 100 గ్రాముల వరకు బంగారం మాత్రమే ఉంచుకోవచ్చు. అంటే బంగారం ఇంట్లో ఉంచుకోవడానికి టాక్స్ లేదు కానీ.. అదే బంగారం విక్రయిస్తే మాత్ర దానిపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. తల్లిదండ్రులు, పిల్లల నుంచి బహుమతిగా బంగారం స్వీకరిస్తే, ఆ బంగారంపై పన్ను వర్తించదు. కానీ బహుమతిగా పొందిన బంగారం విలువ రూ.50వేల కంటే ఎక్కువ ఉంటే వారికి వర్తించే వ్యక్తిగత పన్ను స్లాబ్ ప్రకారం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఒక వేళ బంగారం విలువ రూ.50వేల కంటే తక్కువ ఉంటే ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరమూ లేదు.



# 'ఓదెల 2' మూవీ రివ్యూ.. మితిమీరిన వయలెన్స్





# శివబాలాజీ, మధుమిత క్రేజీ కాంబో..

## గోదారికే సోగ్గాన్నే సాంగ్

టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న సెలబ్రిటీ కపుల్స్‌లో ముందు వరుసలో ఉంటారు శివ బాలాజీ-మధుమిత. ఈ రియల్ లైఫ్ కపుల్ కాంబో క్రేజీ పాటతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. గోదారికే సోగ్గాన్నే అనే జానపద గీతంలో నటించడం విశేషం. సోషల్ మీడియాలోని ఇన్‌ఫ్లూయెన్సర్ టాలెంట్‌ను వెలికితీయాలనే ఉద్దేశంతో ఈ మ్యూజికల్ ఆల్బమ్‌ను మొదలుపెట్టారని చెప్పింది మధుమిత. గోదారి యాసలో సాగే ఈ మ్యూజికల్ ఆల్బమ్ 8 నిమిషాల కంటెంట్‌తో ఉంటుంది. మేమిద్దరం సింగిల్ టేక్‌లో చేశామని శివబాలాజీ అన్నాడు. ఈ ఆల్బమ్‌ను మంచు విష్ణు హెూంబ్యానర్ అవా ఎంటర్‌టైన్‌మెంట్‌పై రూపొందించారు. గోదారికే సోగ్గాన్నే పాటపై మీరూ ఓ లుక్కేయండి.






# నో అప్డేట్స్.. అభిమానులకు నిరాశ తప్పదేమో!

ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్ పాన్ ఇండియా హీరోలుగా ఫుల్ క్రేజ్ సంపాదించారు. చరణ్ ప్రస్తుతం ఓ మూవీ చేస్తున్నాడు. మరో మూవీ లైనులో ఉంది. బన్నీ కూడా రెండు సినిమాల కోసం సిద్ధమవుతున్నాడు. సరిగ్గా ఇలాంటి టైంలో ఓ బ్యాడ్ న్యూస్ అభిమానుల మధ్య చర్చకు కారణమవుతోంది. హీరోలన్నాక సినిమాలు చేస్తుంటారు. మంచి రోజులు చూసుకుని అప్డేట్స్ ఇస్తుంటారు. ఇక పుట్టినరోజున గ్లింప్స్, పోస్టర్స్ లాంటివి రిలీజ్ చేస్తుంటారు. త్వరలో చరణ్ (మార్చి 27), బన్నీ (ఏప్రిల్ 8) బర్త్ డేలు రాబోతున్నాయి. దీంతో కొత్త మూవీ అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. కానీ ఈసారి అలాంటివేం ఉండవని తెలుస్తోంది. చరణ్-బుచ్చిబాబు సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. కొన్నిరోజుల క్రితం ఈయన గుండెల్లో నొప్పి రావడంతో ఆస్పత్రిలో చేరారు. డిశ్చార్జ్ కూడా అయిపోయి ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే గ్లింప్స్ విజువల్స్ రెడీ అయిపోయినా సరే మ్యూజిక్ బాకీ ఉండటంతో చరణ్ పుట్టినరోజు దీన్ని రిలీజ్ చేయడం కష్టమేనని మాట్లాడుకుంటున్నారు. మరోవైపు అల్లు అర్జున్ కొత్త మూవీస్ కి సంబంధించి పుట్టినరోజున అనౌన్స్ మెంట్స్ ఉండొచ్చని అనుకున్నారు. కానీ బన్నీ నానమ్మ ప్రస్తుతం వెంటిలేటర్ పై ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త సినిమాల ప్రకటన సరికాదని, వాయిదా వేసుకున్నట్లు సమాచారం. ఈ రూమర్స్ బట్టి చూస్తే త్వరలో మంచి రోజు చూసుకుని చరణ్, బన్నీ మూవీస్ అప్డేట్స్ రిలీజ్ చేస్తారనిపిస్తుంది.

# థియేటర్స్‌లో ఈ సినిమాలు అట్టర్ ఫ్లాప్.. ఓటీటీలో మాత్రం రచ్చో రచ్చః

ఈ మధ్య కాలంలో ఎత పెద్ద హిట్ అయిన సినిమా అయిన రిలీజ్ అయిన కొద్ది రోజుల వ్యవధిలోనే థియేటర్స్‌లోకి వచ్చేస్తుంది. సినిమా హిట్ అయితే రెండు నెలల్లో ఓటీటీలో సందడి చేస్తుంది. అదే యావరేజ్ అయితే నెల కాకముందే ఓటీటీలో స్ట్రీమ్ అవుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే కొన్ని సినిమాలు థియేటర్స్‌లో పెద్దగా హిట్ కాకపోయిన ఓటీటీలో మాత్రం సందడి చేశాయి. థియేటర్లలో బొక్క బోర్లా పడ్డ పడి డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లో ఆ రెండు సినిమాలు ట్రెండింగ్ లో దూసుకుపోతున్నాయి. ఈ ఏడాది ఒకే రోజు థియేటర్లలో విడుదలైన సినిమాలు థియేటర్స్‌లో పెద్దగా అలరించలేకపోయాయి. కాని ఓటీటీ ట్రెండింగ్ లో దూసుకుపోతున్నాయి. అవి మరేవో కాదు ఎమర్జెన్సీ.. ఆజాద్. బాలీవుడ్ కాంట్రవర్సీ క్వీన్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వచ్చిన హిస్టారికల్ పొలిటికల్ డ్రామా ఎమర్జెన్సీ చిత్రం ఈ ఏడాది జనవరి 17న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో కంగనా ఇందిరా గాంధీ పాత్రలో కనిపించి అలరించింది. అయితే దాదాపు రూ.60 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.22 కోట్ల కలెక్షన్స్ మాత్రమే రాబట్టింది. కాకపోతే నెట్‌ఫ్లిక్స్ లో ఓటీటీలో స్ట్రీమ్ అవుతున్న ఈ చిత్రం టాప్ 3 ట్రెండింగ్ ప్లేస్ లో ఉంది. అంతేకాదు ఈ చిత్రానికి ఐఎమ్డీబీ 5.2 రేటింగ్ ఇచ్చింది.




Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332